ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, ఫిబ్రవరి 24, 2026 | సంపుటి - 22 | సంచిక 149 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## హిందూ దివ్యాంగురాలిపై లైంగిక దాడి

- రకీబ్, సోహైల్, రస్సెల్ సామూహిక అత్యాచారం
- బంగ్లాదేశ్‌లో ఆగని దారుణాలు



**ఢాకా, నినాదం:**

బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు, అకృత్యాలు రోజురోజుకూ తీవ్రమవు తున్నాయి. తాజాగా మరో దారుణం చోటు చేసుకుంది. చాంద్‌పుర్ జిల్లాలో హిందూ మహిళపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. ఆదివారం రాత్రి 9గంటల సమయంలో ఒంటరిగా ఉన్న దివ్యాంగురాలైన మహిళను బలవంతంగా ఎత్తుకెళ్లి దారుణానికి ఒడిగట్టినట్లు తెలుస్తోంది. నిర్మానుష్య ప్రాంతంలో స్పృహ కోల్పోయి ఉన్న మహిళను గుర్తించిన స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు.

తరువాయి 2లో..

## స్వామి భక్తి ఎక్కువైందా ?

### లాఠీఛార్జ్ కు బాధ్యులెవరు..?

### రాళ్లు ఎటు నుండి పడ్డాయి..?

- వందలాది మంది ప్రదర్శనగా ఎలా వచ్చారు...?
- వేలాదిమంది పోలీసులు ఏం చేశారు..?
- డిసిపి అబద్ధం చెప్పారా...?
- ఆ వీడియోల్లో ఏముంది..?
- పోలీసుల మెడకు క్యాతనపల్లి ఇన్సిడెంట్..?

2



తెలంగాణ రాజకీయాల్లో మంటలు రేపుతున్న క్యాతనపల్లి ఇన్సిడెంట్ పోలీసుల మెడకు చుట్టుకోనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సోమవారం సాయంత్రం బిఆర్ఎస్ విడుదల చేసిన వీడియోలు కలకలం రేపుతున్నాయి. వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలు చేసుకుంటూ మున్సిపల్ కార్యాలయం వైపు వస్తున్నట్లుగా వీడియోలో ఉంది. అప్పటికే బిఆర్ఎస్,సిపిఐ కౌన్సిలర్లు ప్రమాణ స్వీకారానికి పోగా కొద్ది మంది మాత్రమే బాల్క సుమన్ తో పాటు అక్కడ ఉండి పోలీసులతోనే ముచ్చటిస్తున్నట్లుగా అందులో ఉంది.అదే సమయంలో వందలాది మంది , వారి వెనుక వరుసగా వాహనాలు తో కార్యాలయం వైపు దూసుకుస్తున్నట్లుగా ఉంది."వారు రెచ్చగొడుతూ వస్తున్నారు సార్" అంటూ అక్కడ డ్యూటీలో ఉన్న ఏసీపీకి బాల్క సుమన్ తో పాటు మరో నాయకుడు సమాచారం ఇస్తున్నట్లుగా కూడా వినవస్తున్నది.

(దుస్స శివప్రసాద్, స్టేట్ బ్యూరో, నినాదం)

క్యాతనపల్లి ఇన్సిడెంట్ రోజుకో మలుపు తిరుగుతున్నది. తాజాగా బిఆర్ఎస్ విడుదల చేసిన రెండు మూడు వీడియోలు కలకలం రేపుతున్నాయి. స్థానిక పోలీసులు ఉన్నతాధికారులను సైతం తప్పుదారి పట్టించారన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. రెండు రోజుల ముందు మంచిర్యాల డిసిపి భాస్కర్ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో చెప్పిన అంశాలు ఈ వీడియో దృశ్యాలకు భిన్నంగా ఉన్నాయి. డిసిపి ఏకపక్షంగా చెప్పినట్లుగా అర్థమవుతుంది. అయితే ఈ వ్యవహారంలో ఎక్కువైన స్వామి భక్తి వల్ల పోలీసులకే షాక్ తగలనుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తలకు తీవ్ర గాయమైన కానిస్టేబుల్ రాకేష్ ఆరోగ్య విషయం పోలీసులు చెప్పేదే తప్ప ఆయన హెల్త్ బులెటిన్ ఏ హాస్పిటల్ ఇప్పటివరకు విడుదల చేయలేదు. కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం అవుతున్నది.

## దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

- సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం
- మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి
- అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల

6

*దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది.*



*సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటి వరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10 శాతం కనీస సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే.*

## అంతర్జాతీయ పరిణామాలే కారణం

### మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

2



**న్యూఢిల్లీ, నినాదం:**

దేశీయ మార్కెట్లో విలువైన లోహాల ధరలు చుక్కలు చూపిస్తున్నాయి. సోమవారం ట్రేడింగ్‌లో వెండి ధర ఏకంగా కిలోకు రూ.15,000 పైగా పెరగగా, బంగారం ధర 10 గ్రాములకు రూ.3,000 పైగా ఎగబాకింది. ఈ అసాధారణ పెరుగుదలపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందిస్తూ.. పెట్టుబడిదారులకు మరియు వినియోగదారులకు కీలక విషయాలు వెల్లడించారు.



## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

### ముగ్గురు జైషే ఉగ్రవాదుల హతం

జమ్మూకశ్మీర్ లోని కిస్ట్‌వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి.

2



## వాట్సాప్ ద్వారా విద్యుత్ సేవలు


### సేవలను సులభంగా చేయాలన్న లక్ష్యం

### టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ సేవలను వాట్సాప్ చాట్ సేవలను ప్రారంభించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఒక ప్రకటనలో తెలిపారు.

2

## న్యాయం కోసం వకీళ్ల చలో అసెంబ్లీ!




**పూర్మశ్రీనివాస్, స్పెషల్ కరస్పాండెంట్ (నినాదం):**

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన న్యాయవాదులు,స్థానిక పోలీసుల మధ్య తలెత్తిన వివాదం తీవ్రస్థాయికి చేరింది.స్థానిక వన్ టౌన్ ఇన్స్ పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తోటి న్యాయవాది తిలక్ పై దాడిచేసి,ప్రశ్నించిన తమతోనీ దురుసుగా వ్యవహరించి బెదిరించారని బార్ సభ్యులు నిరసనోద్యమం ప్రకటించారు.**

ఈ క్రమంలో ఫైలైన ప్రయివేటు కాంప్లెంటుకు రెస్పాండయిన సదరు ఇన్స్ పెక్టర్ కోర్టుకు హాజరయ్యారు.వివరణ ఇచ్చేందుకు ఆయన సమయం కోరగా న్యాయమూర్తి వచ్చేనెల 02 కు గడువిచ్చారు.
కాగా ఆ సీఐ ని శిక్షించేవరకూ ఊరుకునేదిలేదని మొదలెట్టిన విధుల బహిష్కరణను న్యాయవాదులు కొనసాగిస్తున్నారు.ఈ క్రమంలో సోమవారం మరోసారి ప్రత్యేక సమావేశమైన బార్ సభ్యులు పలు కీలక తీర్మాణాలు చేసినట్లు తెలిసింది. సదరు ఇన్స్ పెక్టర్ పై సంబంధిత శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయటం,పరువు నష్టం దావా వేయటం, కొద్దిరోజుల్లో మొదలుకానున్న సెషన్స్ దృష్ట్యా అసెంబ్లీముందు బైటాయించటం,సదరు ఇన్స్ పెక్టర్ ను సస్పెండ్ చేసేవరకు విధుల బహిష్కరణ కొనసాగించటం మొదలగు అంశాలపై సమావేశంలో తీర్మానించినట్లు సమాచారం. అందరికీ న్యాయం చేసే న్యాయవాధులు న్యాయం కోసం చలో అసెంబ్లీకి కార్యక్రమానికి పూనుకోవటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కానుంది. ఘటనలకు అద్దంపట్టే పూర్తి టెక్నికల్ ఆధారాలతో మొదలెట్టిన న్యాయవాదుల పోరాటం

- బార్ సభ్యుల సమావేశం,పలు తీర్మానాలు
- ఇంద్రసేనా రెడ్డిని ఇంటికి పంపేవరకు ఊరుకునేదిలే..
- అప్పటివరకూ ఏ కేసులూ ముట్టేదిలే.
- క్రిమినల్స్ కు ఇచ్చిన మర్యాదకూడా ఇవ్వలేదని ఆవేదన
- ముదురుతున్న పోలీసు, న్యాయవాదుల ఫైట్

ఎలాంటి ఫలితాన్ని ఇవ్వనుందో వేచి చూడాల్సిందే.అప్పటివరకూ 'ఖని' కక్షీదారులు న్యాయసేవలకు దూరముండాల్సిందే.

## నా పేరుతో ఎలాంటి సంస్థలు లేవు

### బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నినాదం:**

తన పేరుతో ఎలాంటి సంస్థలు లేవని, అలా సంస్థలు స్థాపించి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎలాంటి అనుమతులు లేవని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టంచేశారు. కొంతమంది 'కేటీఆర్ సేవా సమితి', 'కేటీఆర్ సేన' లాంటి పేర్లతో సంస్థలను ఏర్పాటు చేసి కార్యకలాపాలు చేపడుతున్నట్లు తెలిసిన నేపథ్యంలో ఆయన పైవిధంగా స్పందించారు. 'నా పేరుతో ఎలాంటి సంస్థలకు అనుమతి లేదు. అలాంటి ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లో ప్రోత్సహించబోం' అని కేటీఆర్ పేర్కొన్నారు.




## టిజి ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

### 23నుంచి ఎప్రిల్ 15 వరకు దరఖాస్తులకు అవకాశం

### మే 12న తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష

తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్`2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల పక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది.

2

## మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు

- మార్చి 31లోగా మెట్రో స్వాధీన ప్రక్రియ పూర్తికి నిర్ణయం
- డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్‌గా వైద్యవిధాన పరిషత్
- ఖమ్మం జిల్లాలో టిటిడి నిర్మాణాలకు 20 ఎకరాలు
- మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరులో జేఎన్‌టీయూకు 70 ఎకరాలు
- అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ కార్యాలయాలకు భూ కేటాయింపులు
- మార్చి 16 నుంచి 30 వరకు అసెంబ్లీ సమావేశాలు
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలు

- ఎల్ అండ్ టి నుంచి మెట్రో రైలు పూర్తి స్వాధీనం
- స్వాధీన ప్రక్రియ పర్యవేక్షణకు భట్టి ఆధ్వర్యంలో ఉపసంఘం




2

## సామాజిక సమానత్వం కోసం కృషి

- వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు
- సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు
- అసెంబ్లీలో సిఎం చంద్రబాబు ప్రకటన

**అమరావతి, నినాదం:**

సామాజిక సమానత్వం అనే లక్ష్యం కోసం ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. రాజకీయంగా కూడా వెనకబడిన వర్గాలకు ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో సోమవారం సంక్షేమ బ్జడెట్ కేటాయింపులపై చర్చించారు. సంక్షేమం విషయంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు.





## కేజీబీవీ బెడ్స్ టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం

### లోకాయుక్తలో ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్‌వీ నేత గెల్లు శ్రీనివాస్

కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆరఎస్‌వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు.

## పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్

- ఇప్పటికే నలుగురు మృతి
- మరో నలుగురి పరిస్థితి విషమం
- పాలవ్యాపారి గణేశ్ అరెస్ట్.. పరీక్షలకు నమూనాలు
- పాలకల్తీ మరణాలపై చంద్రబాబు ఆరా
- అధికారులతో సమీక్షించి తక్షణ చర్యలకు ఆదేశం
- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

2



**రాజమహేంద్రవరం, (నినాదం):** రాజమహేంద్రవరంలో కిడ్నీ సమస్యలతో ఆస్పత్రుల్లో చేరిన వారిలో మరో ఇద్దరు మృతిచెందారు. దీంతో మృతుల సంఖ్య నాలుగుకు చేరింది. చికిత్స పొందుతూ లాలాచెరువు చౌడేశ్వరినగర్‌కు చెందిన ఎన్.శేషగిరిరావు (72), రాధా క్రుష్ణమూర్తి (74) సోమవారం ఉదయం చనిపోయారు. మరో నలుగురి పరిస్థితి విషమంగా ఉంది. వీరంతా పాలు కల్తీ కావడంతో మరణించారని తెలుస్తోంది. దీంతో పాలు పోసే వ్యక్తి గాణెళిశ్‌ను అరెస్ట్ చేశారు.

## అదుపుతప్పి వాగులో పడిన బస్సు..

### పలువురికి గాయాలు

**ఉట్నూరు ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు మండలం షాంపూర్ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు అదుపుతప్పి వాగులో బోల్తా బోల్తా పడింది. ఆసిఫాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం ఉదయం ఆదిలాబాద్ నుంచి వస్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటనా సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు. ఈ ప్రమాదంలో కండక్టర్‌కు తీవ్ర గాయాలు కాగా.. పలువురు ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. స్థానికులు వెంటనే క్షతగాత్రులను ఉట్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.**

## ఏపీలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

- పకడ్బందీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- గంటముందే కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు



**అమరావతి, (నినాదం):రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం 9:00 గంటలకు ఈ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్ష సమయానికి ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని ఇప్పటికే ఇంటర్మీడియట్ బోర్డు స్పష్టం చేసింది.**

## కాశ్మీర్‌లో భారీ ఎన్‌కౌంటర్

**శ్రీనగర్, నినాదం:**

జమ్మూకశ్మీర్ లోని కిస్త్వార్ జిల్లా లో భద్రతాబలగాలకు, ఉగ్రవాదులకు మధ్య భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన జైష్ ఎ మహమ్మద్ కోసం పనిచేస్తున్నారని భద్రతాబలగాలు గుర్తించాయి. మంచుతో నిండిన ఛత్రూ అడవుల్లో ఓ కొండ దిగువన గల మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాగి ఉన్నారన్న కచ్చితమైన సమాచారం అందుకున్న భద్రతాబలగాలు.. ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి ఆ స్థావరాన్ని చుట్టుముట్టాయి. భద్రతాబలగాలు లొంగిపోవాలని హెచ్చరించగా.. తొలుత ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దాంతో భద్రతాబలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఆ ఇంట్లో దాగి ఉన్న ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. మృతి చెందిన ఉగ్రవాదుల్లో కరుడుగట్టిన ఉగ్రవాది, జేఈఎం కమాండర్ సైఫుల్లా కూడా ఉన్నట్టు అనుమానిస్తున్నారు.

## వాట్సాప్ ద్వారా విద్యుత్ సేవలు

**హైదరాబాద్, నినాదం:**

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) వినియోగదారులకు మరింత సులభమైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చింది. విద్యుత్ సేవలను నేరుగా తమ మొబైల్ ఫోన్ ద్వారానే పొందేలా వాట్సాప్ చాట్ సేవలను ప్రారంభించినట్లు టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫారూఖీ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు తమ వాట్సాప్‌లో 8712441912 నంబర్‌ను సేవ్ చేసుకుని హాయ్ అని మెసేజ్ పంపడం ద్వారా ఫిర్యాదుల నమోదు, బిల్లింగ్ వివరాలు, విద్యుత్ సరఫరా స్థితి, సమాచారం వంటి వివిధ సేవలను సులభంగా పొందవచ్చని తెలిపారు. సైబర్ నేరగాళ్లు పంపించే మెసేజ్‌లకు వాట్సాప్ చాట్‌బాట్ చెక్ పెడుతుందన్నారు సీఎండీ. విద్యుత్ సరఫరాలో ఫిర్యాదుల నమోదుతో పాటు బిల్లు జారీచేయకపోయినా, ఆన్‌లైన్ బిల్లు చెల్లించాక ఆ సమాచారం అప్డేట్ కాకపోయినా, ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఏవైనా సమస్యలు తలెత్తినా, విద్యుత్ లైన్లకు చెట్లకొమ్మలు తగిలినా, విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నా.. ఇలా పలురకాల ఫిర్యాదులను వాట్సాప్ చాట్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ టిజి ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ రాష్ట్రంలోని బీఈడీ కళాశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రతిష్టాత్మక టిజి ఎడ్‌సెట్ 2026 నోటిఫికేషన్‌ను వరంగల్‌లోని కాకతీయ యూనివర్సిటీ అధికారులు విడుదల చేశారు. ఈ ఏడాది పరీక్ష నిర్వహణ బాధ్యతలను స్వీకరించిన కేయూ, దరఖాస్తుల ప్రక్రియ నుంచి ఫలితాల విడుదల వరకు పూర్తి షెడ్యూల్‌ను ఖరారు చేసింది. దీని ప్రకారం ఫిబ్రవరి 23వ తేదీ నుండి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుండగా, అభ్యర్థులు ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము చెల్లించకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది. గడువు ముగిసిన తర్వాత కూడా అభ్యర్థుల సౌకర్యార్థం అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే వెసులుబాటును అధికారులు కల్పించారు. రూ. 250 ఫైన్‌తో ఏప్రిల్ 23 వరకు, రూ. 500 ఫైన్‌తో ఏప్రిల్ 27 వరకు , రూ. 1000 అపరాధ రుసుముతో ఏప్రిల్ 30వ తేదీ వరకు దరఖాస్తులను అనుమతించనున్నారు. ఇక పరీక్షా నిర్వహణ విషయానికి వస్తే, మే 12వ తేదీన తెలంగాణ వ్యాప్తంగా టీజీ ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అభ్యర్థుల సంఖ్యను బట్టి ఉదయం , సాయంత్రం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరుగుతాయి. పరీక్ష పూర్తయిన మూడు రోజుల్లోనే అంటే మే 15న అధికారులు ప్రాథమిక కీని విడుదల చేస్తారు. దీనిపై అభ్యంతరాలు ఉంటే స్వీకరించిన అనంతరం, మే 30వ తేదీన తుది ఫలితాలను వెల్లడించనున్నారు. బీఈడీ కోర్సుల్లో చేరాలనుకునే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్‌ను సంప్రదించాలని యూనివర్సిటీ వర్గాలు వెల్లడించాయి.

## కేజీబీవీ బెడ్స్ టెండర్లలో రూ.100 కోట్ల కుంభకోణం

**హైదరాబాద్, నినాదం:**

కేజీబీవీ బంకర్ బెడ్స్ టెండర్లలో జరిగిన రూ.100 కోట్ల కుంభకోణంపై వెంటనే సీబీఐ విచారణ జరపాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సోమవారం లోకాయుక్తలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంభకోణం విషయంలో ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం లో చలనం లేదని ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అవినీతి అడ్డుకట్టలేకుండా కొనసాగుతోందని విమర్శించారు. ముఖ్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ విద్యార్థులు చదువుకునే కేజీబీవీ పాఠశాలల్లో మౌలిక వసతుల పేరుతో ఈ టెండర్లలో భారీ అవినీతి జరిగిందని పేర్కొన్నారు .నాసిరకం బంకర్ బెడ్స్ సరఫరా చేసి టెండర్లలో నియమ నిబంధనలను ఉల్లంఘించి ట్రూఫా , ముఫత్లాన్ కంపెనీలకు టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 12 వేల ఒక బెడ్డును లోకల్ ఎంఎస్ఎంఈలకు లకు లబ్ది చేకూర్చాలనే ఉద్దేశంతో టెండర్‌లో భాగస్వామ్యం చేసారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అదే బెడ్డును రూ. 35 వేలకు మధ్యప్రదేశ్ నుంచి కొనుగోలు చేస్తూ ఒక్కో బెడ్డుపై 22 వేల రూపాయలను ఎస్టిమేషన్ కాస్ట్ పెంచి కాంట్రాక్టర్‌కు లబ్ది చేకూర్చారని ఆరోపించారు. మొత్తం 45,360 బెడ్‌లకు గాను ఒక్కో బెడ్డుకు రూ. 33,446 అందజేస్తున్నాని, దాదాపుగా రూ. 164 కోట్ల రూపాయలను ఢిల్లీలో రాహుల్ గాంధీకి చేరవేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ కుంభకోణంపై వెంటనే సీబీఐతో న్యాయ విచారణ జరపాలని, అక్రమాలకు పాల్పడిన అధికారులపై, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బాధ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ లోకాయుక్తకు ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

## హిందూ దివ్యాంగురాలుపై లైంగిక దాడి

స్థానికంగా నివాసం ఉండే రకీబ్, సోహైల్, రస్సెల్ అనే ముగ్గురు వ్యక్తులు తనపై అత్యాచారానికి పాల్పడినట్లు బాధితురాలు పేర్కొంది. వారు తనను తీవ్రంగా హింసించి గాయపరిచినట్లు తెలిపింది.ఇప్పటి వరకు పోలీసులు నిందితులను అరెస్టు చేయకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాలు, మానవ హక్కుల కార్యకర్తలు నిరసనలకు దిగారు.

## అంతర్జాతీయ పరిణామాలే కారణం

ఆర్బీఐ బోర్డు సమావేశం అనంతరం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. బంగారం, వెండి ధరల పెరుగుదల వెనుక ఉన్న అంతర్జాతీయ పరిణామాలను వివరించారు.. కేంద్ర బ్యాంకుల కొనుగోళ్లు.. గతంలో కేవలం భారత్, చైనా డిమాండ్ వల్లే ధరలు పెరిగేవి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని దేశాల కేంద్ర బ్యాంకులు భారీగా బంగారాన్ని కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నాయి. ఇదే ప్రస్తుత పెరుగుదలకు ప్రధాన కారణం అని వెల్లడించారు. అమెరికా`ఇరాన్ ఉద్రిక్తతలు మరియు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న కొత్త సుంకాల హెచ్చరికల వల్ల స్టాక్ మార్కెట్లు అస్థిరంగా ఉన్నాయి. దీంతో సురక్షితమైన పెట్టుబడిగా భావించే బంగారం వైపు ఇన్వెస్టర్లు మొగ్గు చూపుతున్నారని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. భారత్ తన బంగారం అవసరాల కోసం పూర్తిగా దిగుమతులపైనే ఆధారపడుతోంది.. దేశీయంగా తగినంత వెలికితీత వనరులు లేకపోవడం కూడా ధరలపై ప్రభావం చూపుతోందని వెల్లడించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.. తాజా ధరల వివరాల్లోకి వెళ్తే.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.3,724 పెరిగి.. రూ.1,60,600కి చేరింఇ.. ఇదే సమయంలో కిలో వెండి ధర రూ.15,931 పెరిగి రూ.2,68,875కు ఎగబాకింది.. అయితే, బంగారం, వెండి ధరల పెరుగుదలపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని.. ఆర్బీఐ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తోంది. కొనుగోళ్లు ఇంకా పరిమితి దాటలేదు‘ అని పేర్కొన్నారు ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్.

## సామాజిక సమానత్వం కోసం కృషి

ఆటో కార్మికులు, మత్స్యకారులు, చేనేతలకు కూడా మేలు చేశామని తెలిపారు. నిత్యావసర సరకులు కూడా సక్రమంగా అందించేలా సాంకేతికత సాయం తీసుకున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల కోసం ఎక్కువ కేటాయింపులు చేశామని చెప్పుకొచ్చారు. బడ్జెట్ కేటాయింపులు అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని వివరించారు. స్వర్ణాంధ్ర` 2047 విజన్‌లో భాగంగా తలసరి ఆదాయం రూ.3 లక్షల నుంచి రూ.54 లక్షలకు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భావితరాల అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. అంగన్‌వాడీ నుంచి స్కూళ్లు, కాలేజీల వరకూ మంచి విద్య, వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. పేద వర్గాల ఆదాయం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించామని సీఎం చెప్పారు. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తొలగించటానికి చర్యలు తీసుకుంటున్నామని చంద్రబాబు తెలిపారు.

# మెట్రో విస్తరణకు తొలగనున్న అడ్డంకులు

**హైదరాబాద్,ఫిబ్రవరి23(నినాదం):**

హైదరాబాద్ మెట్రో రైలును ఎల్ అండ్ టీ నుంచి పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ క్యాబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రకటన విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.. స్వాధీనం చేసుకునే ప్రక్రియను పర్యవేక్షించడానికి మంత్రి వర్గ ఉపసంఘాన్ని నియమించింది. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని ఈ కమిటీలో.. మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు సభ్యులుగా ఉంటారు. ఇకపోతే మార్చి 16 నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరుగనున్నాయి. 30 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి. తొలిరోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం ఉంటుంది. 20న బడ్జెట్ ప్రవేశ పెడతారు. దీనికి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇకపోతే మెట్రోకు సంబంధించి గత ఏడాది సూత్రప్రాయంగా జరిగిన ఒప్పందంలో రూ.2 వేల కోట్ల ఈక్విటీని ఏకమొత్తంగా ఎల్ అండ్ టీకి చెల్లించేలా.. రూ.13 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం బదలాయించుకునేలా అవగాహనకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత స్వాధీన ప్రక్రియ మొదలైంది. మెట్రో ఆస్తులు, వాటి విలువను ఐడీబీఐ క్యాపిటల్.. రైట్స్, (ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థ వంటి సాంకేతిక అంశాలపై) డీఎంఆర్‌సీ మదింపు చేసి ప్రాథమిక నివేదికలిచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. హైదరాబాద్ మెట్రోపై తెలంగాణ క్యాబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రోని నిర్వహిస్తున్న ఎలఅండ్‌టీ నుంచి పూర్తిగా ప్రభుత్వాధీనంలోకి తీసుకునేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ప్రకారం మార్చి 31వ తేదీలోపు మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకునేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ టేకోవర్ మొత్తం విలువ సుమారు రూ.15,000 కోట్లుగా అంచనా వేసింది. ఇందులో మెట్రోపై ఉన్న అప్పులు రూ.13,000 కోట్లు కాగా, ఎల్ అండ్‌టీ సంస్థ ఈక్విటీ వాటా రూ.2,000 కోట్లుగా ఉంది. మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వాలంటే మొదటి దశ పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని కేంద్ర ప్రభుత్వం షరతు విధించింది. ఈ నేపథ్యంలోనే మెట్రోను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకునే నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ నిర్ణయంతో హైదరాబాద్ మెట్రో విస్తరణకు మార్గం సుగమం కానుంది. నగరంలో రవాణా సౌకర్యాలు మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో వచ్చిన తర్వాత.. మెట్రో విస్తరణ వేగవంతం అవుతుంది. ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటుంది. రవాణా వ్యవస్థపై ప్రభుత్వానికి పూర్తి నియంత్రణ ఉంటుంది. భవిష్యత్ ప్రాజెక్టులకు కేంద్ర సహాయం పొందడం సులభం అవుతుంది. ఇది నగర అభివృద్ధికి కీలక నిర్ణయంగా భావిస్తోంది. ఇకపోతే ఈ సమావేశంలో రాష్ట్ర పురోగతికి సంబంధించి పలు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. వైద్య విధాన పరిషత్‌లో మార్పులు , భూ కేటాయింపులపై కేబినెట్ ముద్ర వేసింది. రాష్ట్రంలోని వైద్య రంగంలో కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. 'తెలంగాణ వైద్య విధాన పరిషత' పేరును ఇకపై 'డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త'గా మారుస్తూ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మార్పుతో పాటు, ఇప్పటివరకు పరిషత్ పరిధిలో ఉన్న ఉద్యోగులను పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించాలని నిర్ణయించారు. దీనివల్ల వేలమంది వైద్య సిబ్బందికి లబ్ది చేకూరనుంది. రాజకీయ పార్టీల బలోపేతానికి సంబంధించి కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల నిర్మాణానికి భూమిని కేటాయించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.మరికొన్ని కీలక భూ కేటాయింపులపై కూడా కేబినెట్ స్పష్టతనిచ్చింది. ఖమ్మం జిల్లాలో టీటీడీ ఆలయ నిర్మాణం లేదా ఇతర ఆధ్యాత్మిక సేవల కోసం 20 ఎకరాల భూమిని కేటాయించారు. మహబూబాబాద్ జిల్లా గుమ్మడూరు లో కొత్తగా జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీ నిర్మాణానికి గాను 70 ఎకరాల భారీ కేటాయింపుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పరిపాలనా సౌలభ్యం కోసం , రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కోసం తీసుకున్న ఈ నిర్ణయాలు తక్షణమే అమలులోకి రానున్నాయి. స్వల్ప అనారోగ్యం కారణంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశానికి హాజరు కాలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జనగణనపై మంత్రిమండలి భేటీలో కీలక చర్చ జరిగింది. రెండు దశల్లో జనగణన ప్రక్రియ 2027 ఫిబ్రవరిలో రెండో దశ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన జన గణన ప్రక్రియను చేపట్టేందుకు ప్రభుత్వం కీలక ఆమోదం తెలిపింది.





**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నం.Q2, అరుమ్ Q Parc, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై- 400710.
అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా రోడ్, ఎస్‌బిఐ బిల్డింగ్, ఖమ్మం-507001

**డిమాండ్ నోటీస్**

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/గ్యారంటర్లు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు దాని ఇన్కార్పొరేషన్ తేదీ 30-11-2022 నాటికి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది)** నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. మేము తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీతలు/ హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత తేదీతో డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో క్రింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాంకుడా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారుల పేరు | ఎన్.పి.ఎ తేదీ: | డిమాండ్ నోటీసు తేదీ: |
|---|---|---|
| 1) ఎక్కిరాల శ్రీనివాస్ తండ్రి ప్రసాద్, వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: మారుతీ సిటీ కేబుల్ బిజినెస్, నివాసం: ఇం.నెం. 2-1-132/5, టేకులపల్లి, ఖమ్మం జిల్లా, సెల్: 9989848282.... రుణగ్రహీత నం.1......, 2) ఎక్కిరాల ప్రసాద్, తండ్రి రాములు, వయస్సు: 63 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, నివాసం:12-116, కేసరపల్లి, సప్త గిరి గ్రామీణ బ్యాంక్ ఎదురుగా, గన్నవరం, కృష్ణా జిల్లా, సెల్:9897885 23... రుణగ్రహీత/హామీదారు నెం.2....., 3)మంధ పురుషోత్తం, తండ్రి రామనాథం, వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: కిరాణ షాప్, నివాసం. ఇంటి పేరు: 10-6-60/బి, మామిళ్లగూడెం, ఖమ్మం, సెల్:9059945050............రుణగ్రహీత/హామీదారు నెం.3 ........రుణగ్రహీతలు/సహరుణగ్రహీత/హామీదారులు/చట్టపరమైన వారసులు | 31.03.2019 | 22.01.2026 |
| | రావాల్సిన బకాయి మొత్తం: రూ.2200130/- | రుణ మొత్తం: రూ.500000/- |

KHMMATF1805260017: స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: ఎక్కిరాల ప్రసాద్ డాక్యుమెంట్ నెం: 5966/2018: ఖమ్మం జిల్లా, ఖమ్మం ఎస్ఆర్ఓ పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలం, ఖానాపురం హవేలి గ్రామం మరియు పంచాయితీ వద్ద వున్న షెడ్యూల్ ఆస్తి. మింజుమలే సర్వే నెం. 93/^బి వెలుపల మరియు లోపల ఉన్న ప్లాట్ నెం. 28 విస్తీర్ణం 268.88 చ. గజాలలో ఉన్న ఖాళీ ప్రదేశం యావదాస్తి. సరిహద్దు: ఉత్తరం: ప్లాట్ నెం.137, దక్షిణం: 30" అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 30" అడుగుల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.27.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యవడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతను నిషేధించడమైనది.**

తేదీ: 22.02.2026, ప్రదేశం: ఖమ్మం.
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.



**SHRIRAM Finance**

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై- 600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నం.Q2, అరుమ్ Q Parc, Gen 4/1, TTC, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై- 400710.
అధీకృత అధికారి చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, వైరా రోడ్, ఎస్‌బిఐ బిల్డింగ్, ఖమ్మం-507001

**డిమాండ్ నోటీస్**

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/గ్యారంటర్లు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది, శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌తో విలీనం చేయబడింది, తరువాత శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు దాని ఇన్కార్పొరేషన్ తేదీ 30-11-2022 నాటికి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడింది)** నుండి ఆర్థిక సహాయమును వినియోగించుకున్నారు. మేము తెలియజేయునది ఏమనగా సదరు రుణగ్రహీతలు/ హామీదారులు పొందిన రుణ సహాయముపై అసలు మరియు వడ్డీ మొత్తములను గడువు తేదీలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనారు. కావున సదరు ఖాతాను రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా చే జారీ చేయబడిన సూచనలు/ మార్గదర్శకాల ప్రకారం నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు, అనంతరం **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ సంబంధిత తేదీతో డిమాండ్ నోటీస్ జారీ చేస్తూ SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సదరు రుణగ్రహీతలు/ హామీదారులు/ తనఖాదారులను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా ఒప్పంద రేటు ప్రకారం చెల్లింపు తేదీ వరకు నోటీసులో తెలిపిన బకాయి మొత్తము మరియు అనుషంగిక ఖర్చులు, ధరలు, ఛార్జీలు మొదలగు వాటితో నోటీసులో తెలిపిన మొత్తముపై తదుపరి వడ్డీతో క్రింద తెలిపినట్లు చెల్లించవలసిందిగా కోరడమైనది. సదరు నోటీసులు వారి ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపగా అవి బట్వాడా కాంకుడా మాకు తిరిగి వచ్చినందున వాటినే బహిరంగ నోటీసు రూపంలో ప్రచురించడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల సమయ లభ్యతకు సంబంధించి సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

| రుణగ్రహీతలు/సహ రుణగ్రహీతలు/హామీదారుల పేరు | ఎన్.పి.ఎ తేదీ: | డిమాండ్ నోటీసు తేదీ: |
|---|---|---|
| 1) వంశీ ఇయర్పుల, తండ్రి బాల స్వామి, వయస్సు:28 సంవత్సరాలు, వృత్తి: డ్రీమ్స్ అడ్వర్టైజ్‌మెంట్స్, బాలాజీ నగర్ వద్ద, ఖమ్మం, నివాసం: ఇం.నెం.11-3-30/ఎ, బాలాజీ నగర్, ఖమ్మం, సెల్:6281318406. ....రుణగ్రహీత నెం.1.... 2) ఇయర్పుల బాలస్వామి తండ్రి లక్ష్మయ్య, వయస్సు: 71 సంవత్సరాలు, వృత్తి: డ్రీమ్స్ అడ్వర్టైజ్‌మెంట్స్ వద్ద పని, ఖమ్మం, నివాసం: ఇం.నెం. 11-11-229/23/2, రమణగుట్ట, ఖమ్మం, సెల్: 9010241723..... రుణగ్రహీత/ హామీదారు నెం. 2 ........., 3) గండమల్ల రాజ్ కుమార్ తండ్రి యేసయ్య, వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: అడ్వర్టైజింగ్ వ్యాపారం, నివాసం: ఇం.నెం. 1-119/ఎ, దిరిపురం, మొహమ్మదపురం, ఖమ్మం, సెల్: 9908089146..... రుణగ్రహీత/హామీదారు నెం. 3. ........రుణగ్రహీతలు/సహరుణగ్రహీత/హామీదారులు/చట్టపరమైన వారసులు | 30.09.2019 | 22.01.2026 |
| | రావాల్సిన బకాయి మొత్తం: రూ.2161735/- | రుణ మొత్తం: రూ.600000/- |

KHMMATF1806290012- స్థిరాస్తి వివరణ: ఆస్తి యజమాని పేరు: వంశీ ఇయర్పుల డాక్యుమెంట్ నెం: 7430/2018: ఖమ్మం జిల్లా మరియు సిటీ, ఖమ్మం ఎస్ఆర్ఓ పరిధిలో ఖమ్మం అర్బన్ మండలం, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్, బుర్హాన్‌పుర వద్దవున్న షెడ్యూల్ ఆస్తి. ఆర్‌సిసి రూఫ్ హౌస్‌తో నెం. 11-10-829/1 కలిగి, ఆర్‌సిసి రూఫ్ హౌస్ (టైల్స్‌తో సహా) తో పాటు 123.38 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించబడిన ప్రాంతం అన్ని ఫిక్సర్లు, ఎలక్ట్రికల్ ఫిట్టింగ్‌లు, శానిటరీతో సహా 350.00 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఖాళీ స్థలం యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** పి. శ్రీను ఇల్లు, **దక్షిణం:** రోడ్డు, **తూర్పు:** కె. రేణుక బహిరంగ స్థలం, **పశ్చిమం:** సకినమ్మ బహిరంగ స్థలం.

పైన తెలిపిన పరిస్థితుల్లో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యవడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పై రుణగ్రహీతలను, సహ-రుణగ్రహీతలను మరియు/లేదా వారి హామీదారులు (ఏదైతే వర్తించునో అది)ను ఈ నోటీసు ద్వారా కోరడమైనది, విఫలమైనచో ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల గడువు తీరిన తర్వాత సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులోని వర్తించు రూల్స్‌లోని సెక్షన్ 13(4) క్రింద రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనతతో కలుపుకొని సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకొనబడును.
**సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ వారి ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా ఈ నోటీసులో తెలుపబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరత్రా ద్వారా బదిలీ చేయరాదని రుణగ్రహీతను నిషేధించడమైనది.**

తేదీ: 22.02.2026, ప్రదేశం: ఖమ్మం.
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.


# పాలకల్తీతో కిడ్నీ ఫెయిల్యూర్



పాలను పరీక్షలకు పంపారు. రాజమహేంద్రవరంలోని ఒకే ప్రాంతానికి చెందిన పలువురు కిడ్నీ వ్యాధి బారిన పడి ఆస్పత్రుల్లో చేరడంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగిన సంగతి తెలిసిందే. లాలాచెరువు సమీపంలోని చౌడేశ్వరినగర్ పరిసర ప్రాంతాల్లో ఈ నెల 15 తర్వాతి నుంచి వాంతులవడం, మూత్రవిసర్జన కాకపోవడం, పొట్ట ఉబ్బడం తదితర సమస్యలతో ఒక్కొక్కరుగా 14 మంది ఆసుపత్రిలో చేరారు. వీరిలో భాగిశెట్టి కనకరత్నం (76), తాడి క్రుష్ణవేణి (75) ఇప్పటికే మృతి చెందారు. బాధితుల్లో ఎక్కువ మంది 60 ఏళ్లు పైబడినవారే కాగా 5 నెలల శిశువు, మూడేళ్ల బాలుడు కూడా ఉన్నారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అనారోగ్యానికి గురవడంతో వారు ఆదివారం అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఆసుపత్రుల పాలైన బాధితులందరికీ ఒకే వ్యక్తి పాలు పోస్తుండటంతో అక్కడే కల్తీ జరిగి ఉండొచ్చని వైద్యాధికారులు, బాధితులు పోలీసులకు తెలిపారు. శివరాత్రి రోజు పాలు, పెరుగు చేదుగా అనిపించాయని కొంతమంది బాధితులు చెప్పారు. కోరుకొండ మండలానికి చెందిన గణేశ్ అనే వ్యాపారి వీరందరికీ పాలు పోస్తున్నట్లు గుర్తించడంతో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు సమాచారం. బాధితుల నుంచి సేకరించిన రక్త, మూత్ర నమూనాలను టాక్సికాలజీ పరీక్షకు పంపించారు. ఆ నమూనాల నివేదికలు రావాల్సి ఉంది.

**పాలకల్తీ మరణాలపై చంద్రబాబు ఆరా**

రాజమహేంద్రవరంలోని చౌడేశ్వరి నగర్, స్వరూప్ నగర్‌లో స్థానికుల అస్వస్థత, మరణాలపై సీఎం చంద్రబాబు ఆరా తీసారు. పాలకల్తీ వ్యవహారంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, వైద్యారోగ్యశాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో వర్చువల్‌గా ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం బాధితులకు అందుతున్న సాయాన్ని సీఎంకు వారు వివరించారు. మెరుగైన వైద్యం అందించాలని చంద్రబాబు ఆదేశించారు. అధికారులు వెంటనే అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టాలన్నారు. బాదజతులకు మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లో విక్రయదారులు 106 ఇళ్లకు పాలు పంపిణీ చేశారని అధికారులు వివరించారు. పాలు వినియోగించిన కుటుంబాల్లోని 73 మంది నుంచి రక్తన మూనాలను సేకరించామని.. మిగిలిన వారివి కూడా సేకరిస్తున్నామని చెప్పారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల నమూనాలను పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపారని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య శిబిరాలతో పాటు ర్యాపిడ్ టెస్ట్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామని సీఎంకు అధికారులు వివరించారు. పాల నమూనాలపై ఫలితాల అనంతరం విక్రయదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. ఫుడ్ సేఫ్టీ, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు తక్షణమే రాజమహేంద్రవరం వెళ్లాలన్నారు.

# స్వామి భక్తి ఎక్కువైందా..?

**మొదటి బ్యారికేడ్ ఎలా దాటారు..?**

మంచిర్యాల వైపు నుండి ఆర్‌ఓబి మీదుగా మున్సిపల్ కార్యాలయం చేరుకోవాలంటే మొదటి బ్యారికేడ్ ను సర్వీసు రోడ్డు వద్ద ఏర్పాటు చేశారు. రెండవ బ్యారికేడ్ మారుతి నగర్ వద్ద ఉంది. 17న ఉదయం బాల్క సుమన్ తో పాటు సిపిఐ నాయకులను, కౌన్సిలర్లను ముందుగా మొదటి బ్యారికేడ్ వద్ద ఆపగా.., అక్కడున్న అధికారులకు నచ్చజెప్పి టిఆర్ఎస్ సిపిఐ కౌన్సిలర్లు ముందుకు వచ్చారు. రెండవ బ్యారికేడ్ వద్ద మళ్లీ ఆపడంతో బాల్క సుమన్ ఫస్టేట్ అయ్యారు. నిన్న కూడా ఇలాగే ఆపి మా టైం అంత వేస్ట్ చేశారంటూ మొత్తుకున్నాడు. అయితే వెంటనే తేరుకొని అక్కడున్న డిసిపి (జైపూర్) వెంకటేశ్వర్లు కు బాధ్యత అప్పగించారు. తమ కౌన్సిలర్లను కార్యాలయంలోకి చేర్చే బాధ్యత మీదేనంటూ వారికి అప్పగించి బాల్క సుమన్ అక్కడే ఆగిపోయారు. మున్సిపల్ కార్యాలయానికి వెళ్ళలేదు. అదే సమయంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు నినాదాలు చేసుకుంటూ రావడం వీడియోలో స్పష్టంగా కనిపించింది. అక్కడ బిఆర్ఎస్ కార్యకర్తలుఐదు వందల మంది లేరు. పాతిక మంది మాత్రమే ఉన్నారు. ఆవతలి వారు అంత పెద్ద మొత్తంలో ప్రదర్శనగా వస్తూ, బిఆర్ఎస్ కార్యకర్తలకు దగ్గరగా వచ్చేంత వరకు కూడా దాదాపు వంద మీటర్ల దూరం అంటే మొదటి బారికేడ్ నుండి రెండో బారికేడ్ వరకు ఎవరూ వారిని ఆపే ప్రయత్నం చేయలేదు. తోపులాట జరిగే సమయంలో ముగ్గురు నలుగురు పోలీసులు మాత్రం వారి మధ్యలోకి వెళ్లారు. ఆ తర్వాత మంత్రి, ఎంపీ వెహికిల్స్ దూసుకు రావడం, కార్యకర్తల మధ్య తోపులాట జరగడం, బయటి నుంచి రాళ్లు పడడం వీడియోలో కనిపించింది.



**అంతమంది ఎలా వచ్చారు.**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 163 బిఎన్ఎస్ నడుస్తుండగా అంతమంది అక్కడికి ఎలా చేరుకోగలిగారన్నది ఎవరికీ అర్థం కాని ప్రశ్నగా మిగిలింది. పోలీసులు కఠినంగా వ్యవహరించి ఉంటే అంతమంది అక్కడికి వచ్చేవారు కాదు. లాఠీఛార్జ్ జరిగేది కాదు. ముందు రోజు అంత పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల వారు ఊర్లోకి వచ్చారని స్వయంగా పోలీసు ఉన్నతాధికారి చెప్పడం, ఐదు వందల మంది బిఆర్ఎస్ కార్యకర్తలు అక్కడ ఉన్నారని అనడం అందరూ తప్పు పడుతున్నారు.స్వయంగా ఉన్నతాధికారి అలా చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నిస్తున్నారు. బిఆర్ఎస్ విడుదల చేసిన వీడియోలో ఈ విషయం స్పష్టమైంది. కౌన్సిలర్లతో పాటు కేవలం నాలుగు వాహనాలు తప్ప కార్యకర్తలు లేరు. కౌన్సిలర్లు కార్యాలయంలోకి వెళ్ళిన తర్వాత కొద్దిమంది మాత్రమే సుమన్ తో పాటు ఉండగా పెద్ద ఎత్తున ఎదుటి పార్టీ కార్యకర్తలు దూసుకు రావడం కనిస్తున్నది. ఇక పోలీసులు తప్పు మీద తప్పు చేస్తూ, స్థానిక నాయకులను అరెస్టులు చేస్తూ, అరెస్టుల పేరిట బీఆర్ఎస్ నాయకులను అదుపులోకి తీసుకుంటూ దురుసుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇక క్యాతనపల్లి వ్యవహారంలో స్వామి భక్తి ఎక్కువై పోలీసులు.., తమ కౌన్సిలర్లను ఇబ్బంది పెట్టారని, ఎదుటి పార్టీ కౌన్సిలర్ల మానసికంగా, శారీరకంగా ఆందోళనకు గురి చేశారని, మితిమీరిన అధికార దర్పంతో పోలీసులు ప్రవర్తించారని సిపిఐ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆరోపిస్తున్నారు. కాగా రెండు రోజులుగా చాలా వీడియోలను, ఆధారాలను సేకరించిన బిఆర్ఎస్ ఈరోజు కోర్టుకు వాటిని అందించనున్నట్లు సమాచారం. కాగా అధికారంలో ఉన్న పార్టీలకు నాయకులకు కాస్త పోలీసులు అనుకూలంగానే ఉంటారనే విషయం అందరికి తెలిసిందే. కానీ క్యాతనపల్లి విషయంలో పూర్తిస్థాయిలో లొంగిపోయి ప్రవర్తించారనే వాదన వినిపిస్తున్నది. ఏదేమైనా యూనిఫామ్ సర్వీసెస్ ఎప్పుడు కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలి. ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించాలి.

## ఏపీలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

ఈ నేపథ్యంలో విద్యార్థులంతా పరీక్ష ప్రారంభ సమయం కంటే దాదాపు గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. రాష్ట్రంలో ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు మొత్తం 10,57,899 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొదటి సంవత్సరం పరీక్షకు 5,31,275 మంది విద్యార్థులు హాజరయ్యారు. రేపటి నుంచి అంటే మంగళవారం నుంచి మొదలయ్యే ద్వితీయ సంవత్సరం పరీక్షలకు 5,26,264 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షల కోసం1,537 కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు సహా ఎలాంటి గాడ్జెట్‌లకు అనుమతి లేదని ఇప్పటికే విద్యార్థులకు బోర్డు స్పష్టం చేసింది. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద సీసీటీవీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసింది. అలాగే ఆ ప్రాంతంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు. మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యా సంవత్సరంలో చేపట్టిన సంస్కరణల నేపథ్యంలో మొదటి సంవత్సరం గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, సివిక్స్, కామర్స్, హిస్టరీ సబ్జెక్టులకు 32 పేజీల బుక్‌లెట్ ఇవ్వనున్నారు. మిగిలిన, బ్యాక్‌లాగ్ సబ్జెక్టులకు, రెండో సంవత్సరం అన్ని సబ్జెక్టులకూ 24 పేజీల బుక్‌లెట్‌ను అందజేయనున్నారు. ఈ బుక్‌లెట్‌లోనే విద్యార్థులు జవాబులు రాయాల్సి ఉంటుంది. అదనపు జవాబు పత్రాలు ఇవ్వరు.విద్యార్థులను క్షుణ్ణంగా పరిశీలించి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు వెంట తీసుకెళ్లకుండా పరిశీలించి లోపలికి అనుమతించారు. బాలురు కు పురుషులు, బాలికలకు మహిళా సిబ్బంది చెక్ చేసి లోపలికి అనుమతించారు. మొదటి పరీక్ష కావడంతో విద్యార్థులు వెంట తల్లి తండ్రులు వచ్చి పరీక్ష కేంద్రాలకు తీసుకెళ్లారు..విద్యార్థులు ఉత్సాహంగా ఒకరిని ఒకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ లోపలికి వెళ్ళారు. ఉదయం చేరుకున్న విద్యార్థులు వారి యొక్క హాల్ టికెట్స్ నెంబర్ల సరి చూసుకొని పరీక్ష కేంద్రం లోపలికి వెళ్ళారు.

## హెరిటేజ్‌పై బొత్స అసత్య ప్రచారం

కానీ బొత్స ఇంద్రపూర్ డెయిరీకి.. హెరిటేజ్ కో కంపెనీ అని అసత్య ప్రచారం చేశారని ధ్వజమెత్తారు. అంత సీనియర్ నేతకు కో కంపెనీ అనే పదం ఉండదనే విషయం తెలియదా? అని నిలదీశారు. ఆయన ఇప్పటికైనా ఇందపూరు డెయిరీ హెరిటేజ్ కో ప్యాకర్ మాత్రమేనని తెలుసుకోవాలని చెప్పుకొచ్చారు. హెరిటేజ్ లిస్టెడ్ కంపెనీ అని.. తమ మీద సెబీకి కూడా జగన్ అండ్ కో ఫిర్యాదు చేశారని ప్రస్తావించారు. వాటికి సంబంధించి ఏమైనా ఆధారాలు ఇచ్చారా? నిరూపించారా.? అని వైసీపీ నేతలపై మంత్రి లోకేశ్ ప్రశ్నల వర్షం కురిపించారు. కిలో నెయ్యి రూ.360లకు ఎక్కడ దొరుకుతుందో నిరుపించాలని వైసీపీ నేతలకు సవాల్ విసిరారు. కిలో రూ.360లకు దొరుకుతుంటే అది కల్తీ నెయ్యి మాత్రమే అవుతుందని చెప్పుకొచ్చారు. మామూలుగా మార్కెట్‌లో కిలో నెయ్యి రూ.1000ల పైన ఉందని తెలిపారు. జగన్‌మోహన్ రెడ్డి హయాంలోని ఐదేళ్లలో సాక్షి, భారతి సిమెంట్స్‌కు ప్రభుత్వం నుంచి రూ.1000 కోట్ల లబ్ది పొందారని ఆరోపించారు. తాము ఇన్ని సంవత్సరాల్లో ఒక్క రూపాయి కూడా ప్రభుత్వం నుంచి తీసుకోలేదని స్పష్టం చేశారు. క్రికెట్ మ్యాచ్‌లో ఇండియా ఫైనల్స్‌కు వెళ్తే ఆ మ్యాచ్ చూసేందుకు తప్పనిసరిగా వెళ్తానని తెలిపారు. అవసరమైతే జగన్ రెడ్డి వస్తానంటే ఆయనకు కూడా తానే టికెట్ తీసుకుంటానన్నారు. శాసనమండలి సజావుగా జరగాలనుకున్న వైసీపీ సభ్యులు.. నాలుగు రోజులుగా ఎందుకు అడ్డుకుంటారని లోకేశ్ ప్రశ్నించారు. ఇప్పుడు బ్జడెట్ మీద చర్చ కావాలని శాసనమండలిలో వైసీపీ సభ్యులు అడగటం ఏమిటని నిలదీశారు. ఈ విషయం శాసనమండలి సమావేశాలను అడ్డుకున్నప్పుడు వైసీపీ సభ్యులకు తెలియదా? అని నిలదీశారు.

# మాదకద్రవ్యాలపై యుద్ధం ప్రకటించాలి !



**మాదక ద్రవ్యాలను అరికట్టేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అడపాదడపా గంజాయిని, ఇతర మత్తు పదార్థాలను పట్టుకుంటున్నా.. అదేమంత పెద్ద మొత్తంలో కాదని తెలుస్తోంది. చాపకింద నీరులా ఈ వ్యాపారం మూడుపువ్వులు ఆరుకాయలుగా విస్తరిస్తోంది. రోజూ ఎక్కడోచోట దాడుల్లో మత్తు పదార్థాలను పట్టుకుంటూనే ఉన్నారు. అయినా రవాణా ఆగడం లేదు. దొరికిన వారిని ఎన్‌కౌంటర్ చేస్తే తప్ప రవాణా ఆగదేమో అన్న ఆందోళన కలుగుతోంది. నిరుద్యోగులు దీనిని ఓ ఉపాధిగా ఎంచుకోవడం వల్లనే రవాణా సులభంగా మారింది. దీనికితోడు దీంతో డబ్బులు కూడా బాగా రావడంతో యువత దీనిని ఉపాధిగా ఎంచుకుని ఈ ఉచ్చులో దిగుతున్నారు. దీనికి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కూడా ఓ కారణంగా చూడాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పెద్ద ఎత్తున ఆపరేషన్ చేపట్టాల్సి ఉంది.**

ఎడిటోరియల్

యువత పెడమార్గం పట్టకుండా వారికి ఉపాధి చూపాలి. స్కూలుస్థాయిలోనే పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి. కాలేజీల్లో నిఘా పెంచాలి. తెలుగు రాష్ట్రాల్లో ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా పరిస్థితికి అడ్డుకట్ట పడడం లేదు. ముఖ్యంగా యువత మత్తుకు అలవాటు పడి దుర్మార్గాలకు దిగుతున్నారు. మత్తు మనిషిలోని విచక్షణను హరించి వేస్తోంది. ఎలాంటి దారుణాలకు దారి తీస్తుందో చెప్పటానికి అన్నమయ్య జిల్లా మదనపల్లెలో ఇటీవల జరిగిన బాలిక హత్యాచార దుర్మార్గం ఓ హెచ్చరిక కావాలి. ఇదొక్కటే కాదు ఇలాంటి ఘటనలు చాలానే జరుగుతున్నాయి. మత్తులో ఓ మైనార్ బాలికను కొందరు సామూహిక అత్యాచరం చేసారు. అభంశుభం తెలియని పసిపాపను చిదిమేసిన ఘట నలో కులవర్ధన్ అనే దుర్మార్గుడు ఆత్మహత్ చేసుకున్నా సంతోషించడానికి లేదు. నెల్లూరు నగరంలో పట్టపగలే అందరూ చూస్తుండగానే- పెంచ౼లయ్య అనే ప్రజాకళాకారుడిని గంజాయి మూక పొట్టన పెట్టుకొంది. నిజా మాబాద్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ సౌమ్యను ఈ ఏడాది జనవరిలో మత్తు మాఫియా కారుతో గుద్ది, ప్రాణాలు బలిగొంది. గంజాయికి అలవాటు పడ్డ ముఠాలు హత్యలకు, అత్యాచారాలకు పాల్పడుతున్న దారుణ ఉదంతాలు తరచూ చూస్తూనే ఉన్నాం. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అంటకాగుతూ ఈ ముఠాలు తమ దౌర్జన్యాలను చెలాయిస్తు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణన లోకి తీసుకోవాలి. పైపై చర్యలతో ఈ గంజాయి సామ్రాజ్యం నశించిపోదని గ్రహించాలి. అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఖచ్చితమైన కార్యాచరణ రూపొందిం చాలి. గంజాయి, ఇతర మాదకద్రవ్యాలతో సంబంధం ఉన్న ముఠాలను పార్టీల నుంచి వెలివేయాలి. రాజకీయ దన్నుతో విర్రవీగుతున్న గంజాయి సామ్రాజ్యాన్ని సామాజికంగా, రాజకీయంగా అన్ని విధాలా ఒంటరిపాటు చేసినప్పుడే ? దాని నియంత్రణ, నిర్మూలన సాధ్యమవుతుంది. ఈ ఘటన యువతలో మార్పు తీసుకుని వస్తుందని అనుకోవడం భ్రమే అవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో మాదక ద్రవ్యాల విచ్చలవిడి వినియోగం ఆందోళన కలిగించేలా ఉంది. దాని నియంత్రణకు,నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా లాభం లేకుండా పోతోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వరుస ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. వరుసపెట్టి ఈ తరహా దారుణాలు జరుగు తున్నందుకు కఠిన చర్యలు తీసుకోకపోవటం క్షంతవ్యం కాదు. వరుసగా జరుగుతున్న చాలా నేరాల వెనుక మత్తు, మాదకద్రవ్యాలు విపరీతంగా పనిచేస్తున్నాయని ప్రభుత్వాలు గుర్తించాలి. నిందితుల ప్రాణాలు తీసేస్తేనో, జైల్లో వేస్తేనే, లేదా వారే తీసుకుంటేనో ఈ సమస్యకు పరిష్కారం దక్కదు. విస్తరిస్తున్న మాదక ద్రవ్యాల రవాణాను సవాల్‌గా తీసుకోవాలి. కూకటివేళ్లతో సహా పెకలించాలి. దానికి నిరంతరమైన, నిరిష్టమైన కార్యాచరణతో ప్రభుత్వాలు నిచేయాలి. అవసరమైతే ఉభయ తెలుగు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. ఇటీవల కాలంలో రాష్ట్రంలోనూ, దేశంలోనూ గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. పన్నెండేళ్ల వయసు పిల్లలు మొదలుకొని యువకుల వరకూ ఎక్కువగా వినియోగిస్తున్నట్టు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అందమైన భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన విద్యార్థులు మత్తుకు బానిసలై జీవితాలను వ్యర్థం చేసుకుంటున్న ఉదంతాలు కోకొల్లలుగా ఉన్నాయి. మత్తు బానిసలను ఆ ఊబి నుంచి బయటకు తెచ్చే వైద్యానికే దేశంలో ఏటా రూ.15 వేల కోట్ల ఖర్చవుతుందని ఒక అంచనా. చికిత్సకు వెళ్లకుండానే కొందరు మత్తులనే కుప్పకూలి పోతున్నవారు దేశంలో 2003-2013 మధ్య పోలీసు తనిఖీల్లో రూ.40 వేల కోట్ల విలువైన 26 లక్షల కేజీల మాదకద్రవ్యాలు పట్టుబడితే- తరువాతి పదేళ్ల కాలంలో అంటే 2014 - 2025 మధ్య కాలంలో రూ.1.65 లక్షల కోట్ల విలువైన కోటి కిలోల మాదకద్రవ్యాలు దొరికాయి. విచ్చలవిడిగా పెరుగుతున్న మత్తు ద్రవ్యాల వినియోగానికి ఈ గణాంకాలు ఒక ఉదాహరణ. దొరికిన మాదక ద్రవ్యాలే ఇంత పెద్దఎత్తున ఉంటే దేశమంతా విస్తరించి వినియోగమైనది ఎంత ఉంటుందో ఊహించవొచ్చు! మాదకద్రవ్య వినియోగం తొలుత సందాగా మొదలై, ఉత్తేజం ఇస్తున్నట్టుగా అనిపించి, తరువాత మనిషి సర్వ శారీరక వ్యవస్థలనూ నిర్వీర్యం చేస్తుంది. మత్తుకు బానిసయ్యేలా మార్చేసి, విచక్షణను, వివేచనను చంపేస్తుంది. సామాజిక కట్టుబాట్లను, నాగరిక విలువలను కాలదన్ని, మనిషిని మృగంలా మార్చేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నేరాలూ, దారుణాలు చోటు చేసుకుంటున్నాయి. మాదకద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు అస్తవ్యస్త మవుతున్నాయి. ముఖ్యంగా నైజీరియాన్స్ వీసా గడువు ముగిసినా ఇక్కడ తిష్టవేసి మత్తు వ్యాపారం చేస్తున్నారు. వీరిని ముందుగా గుర్తించాలి. మత్తు పదార్థాల రవాణను అరికట్టేందుకు ఆపరేషన్ చేపట్టాల్సిందే. ఇందుకోసం పెద్ద ఎత్తున బలగాలను వినియోగించాలి. యువతను కాపాడుకోవడానికి ఎంత కఠినమైన చర్యలకైనా వెనకాడరాదు.

# దిగుమతులపై సుంకాల విధింపు నిలిపివేత

## సుప్రీం తీర్పుతో దారికొచ్చిన ప్రభుత్వం మంగళవారం నుంచి నిలిపివేస్తున్నట్లు వెల్లడి అమెరికా కస్టమ్స్ శాఖ ప్రకటన విడుదల

**వాషింగ్టన్:** దిగుమతులపై సుంకాల విధింపును మంగళవారం నుంచీ నిలిపి వేయనున్నామని అమెరికా కస్టమ్స్ శాఖ తాజాగా ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక ఎమర్జెన్సీ పేరిట ట్రంప్ ప్రభుత్వం విధిస్తున్న సుంకాలు చెల్లవంటూ అమెరికా సుప్రీం కోర్టు ఇటీవల తీర్పునిచ్చిన నేపథ్యంలో యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్స్ ప్రొటెక్షన్ శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం కింద సుంకాల వసూళ్లను నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అమెరికా కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి 12.01 నుంచి ఇది అమల్లోకి వస్తుందని పేర్కొంది. సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన మూడు రోజులకు కస్టమ్స్‌శాఖ ఈ ప్రకటన విడుదల చేసింది. వెంటనే సుంకాల వసూలును ఎందుకు నిలిపివేయలేదో చెప్పలేదు. ఇప్పటివరకూ వసూలు చేసిన సుంకాల డబ్బును రీఫండ్ చేయడంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిగుమతులపై కొత్తగా 10శాతం కనీస సుంకాన్ని ప్రకటిం చిన విషయం తెలిసిందే. తాజాగా దాన్ని 15 శాతానికి పెంచారు. ఐఈఈపీఏ చట్టా నికి బదులు వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 కింద సర్‌చార్జ్ పేరిట ఈ సుంకాలకు తెరతీశారు. అయితే, అమెరికా చట్టసభల అనుమతి లేనిదే వీటిని కూడా 150 రోజులకు మించి పొడిగించే అవకాశం లేదు. ఇక జాతీయ భద్రత పేరిట స్టీల్, అల్యూమినియం, సెమీకండక్టర్స్, ఆటో రంగాలపై గతంలో విధించిన సుంకాలనూ ట్రంప్ కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాశ్వత ప్రాతిపదికన సుంకాలు విధించేందుకు మార్గాలను అన్వేషించాలని వాణిజ్య విభాగానికి ఆయన సూచించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడాయి. ఇకపోతే సుంకాల విధింపు చెల్లదంటూ అమెరికా సుప్రీం కోర్టు తీర్పు నేపథ్యంలో ట్రంప్‌ప్రభుత్వానికి కొత్త చిక్కులు మొదలయ్యాయి. సుంకాల వల్ల ఇప్పటి వరకూ అధిక ధరలు చెల్లించిన అమెరికన్ కస్టమర్లు తమకు రీఫండ్స్ కావాలని పట్టుబడుతున్నారు. ఈ జాబితాలో ట్రంప్ రాజకీ



య ప్రత్యర్థులతో పాటు కార్పొరేట్ కంపెనీలు కూడా ఉన్నాయి. అయితే, ఈ ప్రక్రియ అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. తాను విధించిన సుంకాల భారం విదేశీ ఎగుమతిదారులపై తప్ప సామాన్య అమెరికన్లు, అమెరికా దిగుమతి దారులపై లేదని ట్రంప్ ఇప్పటివరకూ చెబుతూ వచ్చారు. అయితే, ఆయన రాజకీయ ప్రత్యర్థులు మాత్రం ఈ వాదనతో మొదటి నుంచీ విభేదిస్తున్నారు. అధిక సుంకాల భారాన్ని సామాన్య అమెరికన్లే భరించాల్సి వచ్చిందని మండిపడేవారు. ఇక సుప్రీం తీర్పు తరువాత ఇల్లినాయ్ రాష్ట్ర గవర్నర్ సుంకాల రీఫండ్స్ కోరుతూ ట్రంప్‌నకు బిల్లులు పంపించారు. సుంకాల కారణంగా తమ రాష్ట్రం 9 బిలియన్ డాలర్లు అధికంగా చెల్లించాల్సి వచ్చిందన్నారు. తమ రాష్ట్రంలోని ఒక్కో కుటుంబంపై సగటున 1,700 డాలర్ల అదనపు భారం పడిందని అన్నారు. ఇక కార్పొరేట్ కంపెనీలు కూడా రీఫండ్స్‌కు సిద్ధమవుతున్నాయి. కాస్ట్‌కో, రెవ్లాన్ వంటి పలు సంస్థలు ఇప్పటికే కేసులు దాఖలు చేశాయి. ఇప్పటివరకూ ట్రంప్ ప్రభుత్వం సుంకాల పేరిట 133 బిలియన్‌ల నుంచి 175 బిలియన్ డాలర్ల మేర వసూలు చేసి ఉంటుందని అమెరికా వర్గాలు భావిస్తున్నాయి. సుంకాల డబ్బులో ఏంతో కొంత తిరిగిస్తామని ట్రంప్ వర్గం ఇప్పటికే పలు మార్లు తెలిపింది. అయితే, ఇది అంత ఆషామాషీ వ్యవహారం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. సామాన్య ప్రజలకు నేరుగా రీఫండ్స్ అందే అవకాశాలు తక్కువని ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ కూడా పేర్కొన్నారు. రీఫండ్స్‌లో అధిక భాగం దిగుమతిదారులు, అమెరికన్ కంపెనీలకే వెళుతుందని చెబుతున్నారు. విదేశీ ఉత్పత్తుల దిగుమతి సమయంలో వీరే కస్టమ్స్ శాఖకు నేరుగా సుంకాల రూపంలో అధిక ధరలను చెల్లించారని వివరిస్తున్నారు. రీఫండ్స్ పక్రియ కూడా సంక్లిష్టంగా ఉంటుందని ఇప్పటికే జస్టిస్ ఏమీ కోనీ బేరెట్, జస్టిస్ బ్రెట్ కేవనా హెచ్చరించారు. ఈ విషయంలో కోర్టు కేసులు కొలిక్కి వచ్చేసరికి రెండు నుంచి నాలుగేళ్ల సమయం పడుతుందని ట్రంప్ కూడా ఇటీవల ఓ సందర్భంలో స్వయంగా అంగీకరించారు. వేల కొద్ది దిగుమతిదారుల రిఫండ్స్ అభ్యర్థనలను పరిశీలించడం కస్టమ్స్ శాఖకూ భారంగా మారుతుందని అంటున్నారు. ఇక అంతర్జాతీయ స్థాయిలో కూడా ట్రంప్ సర్కారు పలు కేసులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. న్యూయార్క్ ఫెడ్, జేపీ మోర్గన్, కీల్ ఇన్‌స్టిట్యూ?ట్ అంచనా ప్రకారం, కస్టమ్స్ శాఖ వసూలు చేసిన సుంకాల్లో 90 నుంచి 96 శాతం అమెరికన్ల జేబుల్లోంచే వెళ్లాయి. భారత్, చైనా, మెక్సికో లాంటి దేశాలు తమ ఉత్పత్తుల ధరల తగ్గింపు రూపంలో 4-10 శాతం మాత్రమే సుంకాల భారాన్ని భరించాయి.

# తిరుమలలో నాకాబందీ

## విస్తృతంగా తనిఖీలు చేపట్టిన పోలీసులు ఆరు ప్రత్యేక బృందాలతో ఏకకాలంలో సోదాలు



**తిరుమల, ఫిబ్రవరి23 (నినాదం):** తిరుమలలో యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. తిరుమల డీఎస్పీ పర్యవేక్షణలో బాలాజీ నగర్ ప్రాంతంలో విస్తృత స్థాయి నాఖాబందీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖతో పాటు టీటీడీ విజిలెన్స్, ఏపీ ఫారెస్ట్, టీటీడీ ఫారెస్ట్, ఫైర్ శాఖ, టీటీడీ రెవెన్యూ, రెవెన్యూ శాఖ, బిడి టీమ్స్, ఎక్సైజ్ శాఖ, హెల్త్ శాఖలకు చెందిన సుమారు 90 మంది సిబ్బంది పాల్గొన్నారు. మొత్తం 6 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో బాలాజీ నగర్ ప్రాంతంలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా టీటీడీ కేటాయించిన నివాసాల్లో అనుమతి పొందిన వ్యక్తులే ఉంటున్నారా లేదా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా నివసిస్తున్నారా అనే కోణంలో పరిశీలన చేపట్టబడింది. ప్రతి విభాగం వారు తమ తమ శాఖలకు సంబంధించిన అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించారు. ఈ నాఖాబందీ కార్యక్రమంలో మొత్తం 820 ఇళ్లను తనిఖీ చేయగా, సరైన గుర్తింపు కార్డులు లేని 16 మంది అనుమాని తులను అదుపులోకి తీసుకు న్నారు. అలాగే గుర్తింపు పత్రాలు లేని 11 వాహనాలను స్వాధీనం చేసుకున్నా రు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు స్థానికులతో సమావేశమై, తమ ఇళ్లను అపరిచిత వ్యక్తులకు బాడు గకు ఇవ్వవద్దని, సరైన గుర్తింపు లేకుండా ఎవరినీ పనులకు నియమించవద్దని సూచించారు. తిరుమల పవిత్రతకు భంగం కలిగించే విధంగా ఎవరూ ప్రవ ర్తించరాదని స్పష్టం చేశారు. స్థానికనివాసులు ఈనాఖాబందీ కార్యక్రమానికి పూర్తి స్థాయిలో సహకారం అందించగా, తిరుమలలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్‌శాఖ మరింత కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు, టీటీడీ చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ అధికారి మురళీకృష్ణ, ఆదేశాల మేరకు, తిరుమల అదనపు ఎస్పీ సూచనలతో ఈ తనిఖీలు చేపట్టారు.

# ప్రజాసేవలో మేటి జెట్టి ఈశ్వరీబాయి

**ఆమె బాబాసాహెబ్ అంబేద్కర్ అడుగు జాడలలో నడిచిన ధీర వనిత. రాజకీయాలలో నైతిక విలువల కోసం ఉద్యమించిన నిజాయితీ పరురాలు. ఉత్తమ శాసన సభ్యురాలు, నిరాడంబ రతకు, నిస్వార్థ సేవకు ప్రతిరూపం. దేశభక్తి, ప్రజాసేవ, మహిళా భ్యుద యం ఆమె దృక్పథం. లంచగొండి అధికారులకు సింహ స్వప్నం. భారతీయ రిపబ్లికన్ పార్టీ నాయకురాలిగా, అంబేద్కరు వాదిగా, దళిత సంక్షేమ కర్తగా,సమాజ సేవకురా లిగా సుపరిచితులు. ఆమే జెట్టి ఈశ్వరీ బాయి. ఆమె పోరాట పటిమ చరిత్రలో అద్వితీయం, అనితర సాధ్యం.**



పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో సామాజిక సేవారంగంలో గణనీయమైన కృషి సలిపిన వారిలో ఒకరు జెట్టి ఈశ్వరీబాయి. తరతరాల నుంచి సమాజంలో పీడనకు గురి అవుతూ, బానిసత్వంలో మగ్గుతూ అణగారిన ప్రజలకు విముక్తి కలిగించ డానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయం. ఈశ్వరీబాయి తన బాల్యం నుంచి స్త్రీ, పురుషుల మధ్యకులాలు, మతాల మధ్య ఈ అంతరాల గురించి ఆలోచించేది, మదన పడేది. ఉద్య మించకుండా, పోరాడ కుండా, ఆత్మగౌరవంతో ప్రజలకు ఏదీ దక్కదని అర్థం చేసుకుని ప్రజలను అందుకు సన్నద్ధం చేసేది. చిన్న, సన్నకారు రైతుల సమస్యలు, రైతు కూలీల కనీస వేతనాలు, ఎస్సీ, ఎస్టీలకు బంజరు భూమితో పాటు ఇండ్ల స్థలాల కేటాయింపు, చేనేత, బీడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆర్‌పీఐ నాయ కత్వంలో ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారు. ఈశ్వరీబాయి 1918, డిసెంబరు 1 వ తేదీన సికింద్రాబాదులోని చిలకల గూడలో ఒక సామాన్య దళిత కుటుంబంలో జన్మించారు. తల్లి రాములమ్మ, తండ్రి బల్లెపు బలరామ స్వామి. ప్రాథమిక విద్య ఎస్.పి.జి. మిషన్ పాఠశాలలో, అనంతరం కీస్ హైస్కూలులో ఉన్నతవిద్య చదువుకున్నారు. ఆమె వివాహం 13వ ఏటనే పూణే లోని ఒక సంపన్న కుటుంబానికి చెందిన దంత వైద్యుడు జెట్టి లక్ష్మీనారాయణతో జరిగింది. ఆమెకు ఒక కూతురు పుట్టిన అనంతరం భర్త చనిపోగా, ఈశ్వరీ బాయి కూతుర్ని తీసుకొని హైదరా బాదులోని పుట్టింటికి తిరిగి వచ్చారు. తన కాళ్ళపై తాను నిలబడి, సాంఘిక అభ్యుదయానికి కృషి చేశారు. చిలకలగూడా లోని మురికివాడలకి వెళ్లి వయోజ నులకు చదువు చెప్పానని ఈశ్వరీబాయి అక్కడ ఓ బోర్డు పెట్టి, ఓ వరండాలో అందరినీ జమచేసి చదువు చెప్పేవారు.

భర్త చనిపోయి పుట్టింట్లో ఉన్నా ఈశ్వరీబాయి ఎవరిమీదా ఆధార పడకుండా స్వతంత్రంగా జీవించా రు. మెట్రిక్ పాసై పరోపకారిణి అనే ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా వృత్తి జీవితం ప్రారంభించారు.. ఆ పాఠశాలలో పనిచేస్తూనే కొందరు సంపన్న కుటుంబాల పిల్లలకు బోధనా తరగతులను నిర్వహించేవారు. స్వంత డబ్బు తోనే గీతా ప్రైమరీ స్కూలు, గీతా మిడిల్ స్కూలు అనే విద్యా సంస్థలను ప్రారంభించారు. ఈశ్వరీ బాయికి తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, ఇంగ్లీషు భాషలలో మంచి పరిజ్ఞానం ఉండేది. హైదరాబాదు ప్రజలతో కలిసి పనిచేయడానికి బహుభాషా పరిజ్ఞానాన్ని ఆమె సద్వినియోగ పరుచుకున్నారు. ఎవరు ఏ భాషలో మాట్లాడితే ఆ భాషలోనే సమాధాన మిచ్చేవారు. అలా అందరికీ ఆత్మీయులయ్యారు. ఉపాధ్యాయురాలిగా ఉద్యోగం చేస్తూనే, సాంఘిక సేవలో పాల్గొన్నారు. ఈశ్వరీబాయి రెడ్ క్రాస్ సొసైటీ జీవిత కాలపు సభ్యురాలుగా, చాలా కార్యక్రమా ల్లో పని చేశారు.

1951లో హైదరాబాదు - సికింద్రాబాదు నగర పురపాలక సంఘానికి ప్రజాస్వామ్య రీతిలో తొలిసారిగా ఎన్నికలు జరగగా. ఆమె చిలకల గూడ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి, విజయం సాధించారు. కౌన్సిలరుగా మురికివాడల్లో మంచి నీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పా ట్లు, మరుగుదొడ్ల నిర్మాణం ఇతర ఎన్నో కార్యక్రమాలను చేపట్టారు. కార్మికులకు ఇళ్లస్థలాలను ఇప్పిం చారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా శక్తివంచన లేకుండా అహర్నిశలు శ్రమించారు. కౌన్సిలరుగా రెండు పర్యాయాలు పని చేశారు. వెను కటి హైదరాబాద్ రాష్ట్రంలో షెడ్యూ ల్డు కులాల ప్రజల సంక్షేమానికి 1950లో షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ అనే కొత్త కమిటీ ఏర్పడింది. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఎ.పి. షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ గా రూపొందింది. దీనికి ఈశ్వరీ బాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 1956 అక్టోబర్ 14న నాగపూర్‌లో ఐదు లక్షల మంది అనునాయులతో బౌద్ధ దమ్మ దీక్ష స్వీకారం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె కీలక పాత్ర పోషించారు.

1962లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఈశ్వరీబాయి నిజామా బాద్ జిల్లాలో కొత్తగా ఏర్పడి, షెడ్యూల్డు కులాల వారికి రిజర్వు చేయబడిన ఎల్లారెడ్డి నియోజక వర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర శాసనసభకు పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో టి.ఎస్.సదాలక్ష్మి చేతిలో ఓడిపోయారు. 1967లో జరిగిన ఎన్నికల లో తిరిగి అదే స్థానం నుండి పోటీ చేసి దేవాదాయ శాఖమంత్రిగా పనిచేస్తున్న సదాలక్ష్మిపై విజయం సాధించారు.

1969లో మొదలైన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఉద్యమం తొలి దశలో ఆమె చేసిన కృషి ప్రశంస నీయం. తెలంగాణ ఉద్యమం కోసం సెపరేట్ తెలంగాణ పోరాట సమితి (ఎస్‌టిపిఎస్) అనే పార్టీని స్థాపించారు. 1972లో తిరిగి ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి సెపరేట్ తెలంగాణ పోరాట సమితి అభ్యర్థిగా పోటీ చేసి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నంది ఎల్లయ్యపై గెలిచి రెండవ సారి శాసన సభలో అడుగు పెట్టారు. ఆనాటి రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకులలో తరిమెల నాగిరెడ్డి, వావిలాల గోపాల కృష్ణయ్య, జి. శివయ్యల వరుసలో ఈశ్వరీబాయి కూర్చునే వారు. పది సంవత్సరాల పాటు శాసనసభలో ప్రతిపక్ష నాయకులలో ముఖ్యమైన పాత్ర వహించారు. అంబేద్కర్ స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణను దళిత, బహుజన దృక్పథంతో అర్థం చేసుకొని పాలకులను ప్రజా క్షేత్రంలో ప్రశ్నించిన ధీర వనిత ఈశ్వరీబాయి.

తెలంగాణ ప్రజా సమితిలో ఆమె కీలక పాత్ర పోషించారు. దానికి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని గణాంకాలతో సహా వివరించి ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని ఆమె ఉధృతం చేశారు. 1970లో తెలంగాణ ప్రజాస మితికి 10 లోక్‌సభ స్థానాలను కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రజాసమితి నాయ కులు పదవులకు ఆశపడి తెలం గాణ ఉద్యమానికి ద్రోహం చేశారు. ఆ సందర్భంలో ఈశ్వరీబాయి 'సంపూర్ణ తెలంగాణ ప్రజా సమితి'ని స్థాపించి తెలంగాణ వాదాన్ని, ఉద్యమాన్ని నిలబెట్టిన నిఖార్సైన తెలంగాణ వాది ఈశ్వరీబాయి. తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎంతవరకైనా పోరాడే తత్వం ఆమె సొంతం. తెలంగాణ అంశంపై సభలో జరిగిన చర్చలలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన అన్యాయాలపై గణాంకా లతో వివరించే వారు. ముల్కీ రూల్స్ ఉల్లంఘనను గర్హించారు.

ఈశ్వరీబాయి కొంతకాలం మహిళా, శిశు సంక్షేమ బోర్డుకు అధ్యక్షు రాలిగా ఉన్నారు. 1952 నుండి 1990 వరకు నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవా రంగంలో పనిచేస్తూ దళిత ప్రజలు, వెనుకపడిన, బలహీ న, బడుగువర్గాల, మహిళల అభ్యు దయానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి వాటిని అమలు జరిపారు. ఈశ్వరీ బాయి జ్ఞాపకార్థం ట్రస్టు, నర్సింగ్ కాలెజి నిర్వహించ బడుతున్నాయి. ఈశ్వరీబాయి ఏకైక పుత్రిక జె. గీతారెడ్డి. ఆమెను వైద్య విద్యలో పట్టభద్రురాలను చేసి, విదేశాలలో ఉన్నత చదువులు చదివించి డాక్టర్ని చేశారు. తన వలెనే తన కూతురు కూడా సమాజసేవలో పాల్గొనాలని ఆమె అభిలషించారు. గీతారెడ్డి రాష్ట్ర మంత్రిణిగా పనిచేశారు. ఈశ్వరీబాయి క్యాన్సర్ వ్యాధికి గురై 1991, ఫిబ్రవరి 24 వ తేదీన హైదరాబాదులో మరణించారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్... 9440595494**

# వైభవంగా సాగుతున్న యాదాద్రి బ్రహ్మోత్సవాలు

## గోవర్ధనగిరిధారిగా దర్శనమిచ్చిన నారసింహుడు



**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి23(నినాదం):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం యాదగిరీశుడిని 'గోవర్ధనగిరిధారి' అలంకరణలో భక్తులు సేవించారు. భక్తజన రక్షణెకి ధ్యేయంగా అవతారాలు దాల్చిన స్వామివారు ప్రకృతి బీభత్సం నుంచి కాపాడే భక్తజన బాంధవుడిగా శ్రీకృష్ణుడి లీలలను ప్రతిబింబించే అలంకరణలో దివ్య మనోహరంగా భక్తజనులకు దర్శనమిచ్చారు. తన చిటికెన వేలుతో గోవర్ధన పర్వతాన్ని ఎత్తిపట్టి గోపాలులను రక్షించిన మహిమలను అర్చకులు అలంకార విశిష్టతను భక్తులకు వివరించారు. భక్తుల గోవిందనామ స్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు. ఉత్సవాలను ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు, అర్చక బృందం, వేదపడింతులు, రుత్వికులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామివారు సింహ వాహనం పై ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నర్సింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈవోలు, పర్యవేక్షకులు, ఉద్యోగ, సిబ్బంది, భక్తులు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# సెంట్రల్ ఎక్సైజ్ సేవల పట్ల అవగాహన కలిగి ఉందాం !

(24 ఫిబ్రవరి "సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం" సందర్భంగా)

1855లో భారత దేశంలోనే అతి పురాతనమైన విభాగం "సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్" ఏర్పడింది. భారత రెవెన్యూ, ఆర్థిక శాఖల పరిధిలో పని చేస్తున్న సెంట్రల్ ఎక్సైజ్ లేదా సెంట్రల్ జీఎస్టీ శాఖ ఎక్సైజ్ డ్యూటీ, సర్వీస్ టాక్స్, కస్టమ్స్ డ్యూటీ, నార్కొటిక్స్ డ్యూటీ, జీఎస్టీ లాంటి పన్నులను సక్రమంగా వసూలు చేయడంలో ప్రధాన భూమికను నిర్వహిస్తూ, మాదకద్రవ్యాల అక్రమ రవాణాను కూడా అరికట్టడంలో తన వంతు కర్తవ్యాన్ని సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నది.

**సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం:**
24 ఫిబ్రవరి 1944న "సెంట్రల్ ఎక్సైజ్ అండ్ సాల్ట్ చట్టం-1944" ఏర్పడిన శుభ సందర్భానికి గుర్తుగా ప్రతి ఏట 24 ఫిబ్రవరిన దేశవ్యాప్తంగా "సెంట్రల్ ఎక్సైజ్ దినోత్సవం" నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా సామాన్య ప్రజలకు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ పట్ల కనీస అవగాహన కల్పించడంతో పాటు సదస్సులు, కార్యశాలలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యాలయాల్లో పోటీలు, అవార్డుల ప్రదానం లాంటివి నిర్వహించడం జరుగుతుంది. సెంట్రల్ ఎక్సైజ్ శాఖలో నిష్టతో సేవలందించిన సిబ్బందిని గుర్తించి సన్మానాలు కూడా చేయడం అభినందనీయం.

**జిఎస్టీ అమలు:**
వస్తు ఉత్పత్తి పరిశ్రమల వ్యాపార లావాదేవీల్లో అవకతవకలను అరికట్టడానికి, పారదర్శకత పెంచడానికి, సత్సాంప్రదాయాలను నెలకొల్పడానికి, సంబంధిత చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి సెంట్రల్ ఎక్సైజ్ శాఖ కృషి చేస్తున్నది. ఈ శాఖలో కస్టమ్స్ ఆక్ట్-1962, కస్టమ్స్ ట్రాఫిక్ ఆక్ట్-1975, సెంట్రల్ ఎక్సైజ్ ఆక్ట్-1944, సర్వీస్ ఆక్ట్ లాంటి చట్టాలను గట్టిగా అమలు చేయడంలో సెంట్రల్ ఎక్సైజ్ పాత్ర చాలా పెద్దది. ప్రస్తుతం అమలు అవుతున్న జిఎస్టీ అమలు 01 జూలై 2017 నుంచి అమలులోకి వచ్చింది. పన్నుల వసూళ్లు సమర్థవంతంగా జరిగితే ప్రభుత్వ ఆదాయం పెరిగి పేదరిక నిర్మూలనతో పాటు దేశాభివృద్ధి సుసాధ్యం అవుతుంది.

ప్రభుత్వ రంగ సంస్థలు తమ తమ విధులను సక్రమంగా నిర్వహించిన నాడు దేశ ఆదాయం భారీగా పెరగడం, వాటితో దేశ సుస్థిరాభివృద్ధి సుసాధ్యం కావడం జరుగుతుందని గమనించి అవినీతికి తావులేని ప్రభుత్వ యంత్రాంగాలు విధి నిర్వహణలో నిమగ్నం అయినపుడు నీతివంతమైన పాలన, పౌర సమాజం మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతుంది. "ధనవంతున్ని కావాలని కలలు కనడం కన్న లక్ష్యాలను ఛేదిస్తూ విజయ తీరాలను ముద్దాడడం మిన్న" అని నమ్ముదాం, మనం ఎదుగుతూ, మన దేశాభివృద్ధికి దోహదపడదాం.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి 9949700037**

# ఆర్టీసీ మనుగడపై రేవంత్ సర్కార్ నీలినీడలు

తెలంగాణ సామాజిక, ఆర్థిక జీవననాడి అయిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (యాౕజ) నేడు ఒక అత్యంత క్లిష్టమైన సంధి కాలంలో ఉంది. సామాన్యుడిని గమ్యస్థానాలకు చేర్చే ఈ వారధి ఇప్పుడు పాలకుల నిర్లక్ష్యం, నెరవేరని హామీల మధ్య కొట్టుమిట్టాడుతోంది. ఒకవైపు ప్రజాకర్షక పథకాలతో ప్రజల మన్ననలు పొందాలని చూస్తున్న ప్రభుత్వం, మరోవైపు ఆ పథకాల భారాన్ని మోస్తున్న సంస్థను, దానిపై ఆధారపడ్డ వేలాది మంది కార్మికుల భవిష్యత్తును విస్మరిస్తోంది. ఎన్నికల ప్రచార సభల్లో "ఆర్టీసీ కార్మికులు నా కుటుంబ సభ్యులు.. అధికారంలోకి రాగానే సంస్థను ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో విలీనం చేసి అండగా ఉంటాం" అని గంభీరంగా ప్రకటించిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పీఠం అధిష్టించిన తర్వాత ఆ మాటలను తుంగలో తొక్కడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

### మహాలక్ష్మి పథకం.. వెలుగుల వెనుక ఆకలి కేకలు

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల్లో విపరీతమైన ఆదరణ పొందిన మాట వాస్తవమే. నిరుపేద మహిళలకు ఇది ఆర్థిక ఊరటనిస్తోంది. కానీ, ఈ పథకం అమలుకు కావలసిన ఆర్థిక వెన్నుముకను అందించడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైంది. మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి ప్రభుత్వం ఆర్టీసీకి నెలనెలా చెల్లించాల్సిన రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఇప్పుడు కొండలా పేరుకుపోతున్నాయి. క్షేత్రస్థాయి సమాచారం ప్రకారం, ఈ బకాయిలు ఇప్పటికే ?2,000 కోట్ల నుండి ?2,400 కోట్ల మార్కును దాటేశాయి. నెలకు దాదాపు ?300 కోట్ల మేర ఆదాయం కోల్పోతున్న సంస్థకు, ప్రభుత్వం విడతల వారీగా నామమాత్రపు నిధులు విదుల్చుతూ కాలయాపన చేస్తోంది. దీనివల్ల డీజిల్ బిల్లులు కట్టలేక, బస్సుల టైర్లు, కనీస విడిభాగాల కొనుగోలు చేయలేక డిపో మేనేజర్లు చేతులెత్తేస్తున్నారు. ప్రభుత్వ ప్రచార కండూతికి ఒక గొప్ప సంస్థ బలిపశువుగా మారుతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

### ఎలక్ట్రిక్ బస్సులు... ఆధునీకరణ ముసుగులో ప్రైవేటీకరణ కుట్ర?

ప్రభుత్వం ఇటీవల కాలంలో పెద్దఎత్తున ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడుతున్న తీరు చూస్తుంటే, ఇది సంస్థ అభివృద్ధి కోసమా లేక ప్రైవేట్ వ్యక్తులకు లాభం చేకూర్చడానికా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. ప్రస్తుతం నడుస్తున్న ఎలక్ట్రిక్ బస్సుల్లో అధిక శాతం 'గ్రాస్ కాస్ట్ కాంట్రాక్ట్' (+జజ) పద్ధతిలో అద్దెకు తీసుకున్నవే. అంటే బస్సు ప్రైవేట్ యజమానిది, డ్రైవర్ ప్రైవేట్ వ్యక్తి.. కేవలం కండక్టర్ మాత్రమే ప్రభుత్వ ఉద్యో గి. కొత్త బస్సులను సంస్థ ద్వారా స్వయంగా కొనుగోలు చేసే అవకాశం ఉన్నా, ప్రభుత్వం కావాలనే అద్దె బస్సులను ప్రోత్స హించడం ద్వారా సంస్థను పరోక్షంగా ప్రైవేట్ పరం చేస్తోందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇది ఆర్టీసీ అస్థిత్వాన్ని దెబ్బతీసి, భవిష్యత్తులో వేలాది మంది కార్మికుల ఉపాధిని దెబ్బతీసే ప్రమాదకర పరిణామం. లాభాల మాట దేవుడెరుగు, సంస్థ ఆస్తులను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా అప్పగించే ప్రక్రియకు ఇది నాంది అని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

### కార్మికుల 'గోస'.. మళ్లీ కెసిఆర్ పాలనపై మక్కువ!

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడే అసలైన మలుపు మొదలైంది. రేవంత్ రెడ్డి పాలనలో తమ సమస్యలు పరిష్కారం కాకపోగా, మరింత జటిలమవుతున్నాయని గ్రహించిన కార్మికులు.. ఇప్పుడు బహిరంగంగానే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనను గుర్తుచేసుకుంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో సమ్మెలు, తీవ్రమైన విభేదాలు ఉన్నప్పటికీ, కేసీఆర్ ప్రభుత్వం చివరి దశలో సంస్థ విలీన ప్రక్రియకు చట్టబద్ధమైన పునాది వేసిందని కార్మికులు నేడు బలంగా నమ్ముతున్నారు. "కేసీఆర్ గారు కనీసం



జీతాలు, డీఏల విషయంలో మాకు కొంత భరోసా ఇచ్చారు. కానీ ఈ ప్రభుత్వం హామీలతో ఊరించి ఇప్పుడు ఉరివేస్తోంది" అని ఒక సీనియర్ డ్రైవర్ ఆవేదన వ్యక్తం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి అద్దం పడుతోంది. నాడు బీఆర్‌ఎస్ ప్రభుత్వం మీద తిరుగుబాటు చేసిన అదే కార్మికులే నేడు ఆ పాలన నయం అని పొగడటం చూస్తుంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై వ్యతిరేకత ఏ స్థాయిలో గూడుకట్టుకుందో అర్థం చేసుకోవచ్చు.

### విస్మరించిన హామీలు --పెండింగ్ బకాయిల ఉచ్చు

ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లు కేవలం జీతాల పెంపు మాత్రమే కాదు, అవి వారి హక్కులు. 2017 పీఆర్సీ (గా=జ) బకాయిలు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయి. పదికి పైగా కరువు భత్యాలు (ణూ) కార్మికులకు అందాల్సి ఉంది. అన్నిటికంటే దారుణమైన విషయం ఏమిటంటే, రిటైర్డ్ ఉద్యోగుల పీఎఫ్ (గాఫీ), సీసీఎస్ (జజూ) నిధులను ప్రభుత్వం తన అవసరాలకు వాడుకుని వారికి తిరిగి చెల్లించకపోవడం. తమ జీవితాంతం రెక్కలు ముక్కలు చేసుకుని దాచుకున్న కష్టార్జితం కోసం, వృద్ధాప్యంలో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితిని ప్రభుత్వం కల్పించింది. విలీనం చేస్తామని అసెంబ్లీ సాక్షిగా, మేనిఫెస్టో సాక్షిగా చెప్పి ఇప్పుడు మౌనం వహించడం కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే.

### ముగుస్తున్న సహనం... సమరం

ప్రభుత్వ మొండి వైఖరి, బకాయిల ఎగవేత, ప్రైవేటీకరణ దిశగా అడుగులపై నిరసనగా ఆర్టీసీ కార్మిక సంఘాల జేఏసీ (జీూజ) 'సమర శంఖం' పూరించింది. 'చలో సెక్రటేరియట్' పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది కార్మికులు రాజధాని బాట పడుతున్నారు. ఇది కేవలం ఒక నిరసన ప్రదర్శన కాదు.. దశాబ్దాల చరిత్ర కలిగిన ఒక ప్రజారవాణా సంస్థను కాపాడుకోవడానికి జరుగుతున్న చారిత్రక పోరాటం. ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తే అది వికటించే అవకాశం ఉంది.

### తక్షణ కర్తవ్యం ఏమిటి?

ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'నీటి మూటల' హామీలను పక్కన పెట్టి, వాస్తవికతను గుర్తించాలి. ఆర్టీసీని కేవలం ఒక ఓటు బ్యాంకు రాజకీయ సాధనంగా చూడకుండా, ఒక సేవా సంస్థగా గుర్తించి ఆదుకోవాలి. పేరుకుపోయిన బకాయిలను వెంటనే విడుదల చేసి, డీజిల్ మరియు నిర్వహణ ఖర్చులకు నిధులు కేటాయించాలి. అన్నిటికంటే ముఖ్యంగా, ఇచ్చిన మాట ప్రకారం సంస్థ విలీన ప్రక్రియను వేగవంతం చేసి కార్మికుల్లో భరోసా నింపాలి. లేదంటే, అక్షర బద్ధమైన ఈ కార్మికుల ఆగ్రహం ప్రభుత్వ పునాదులను కదిలించడం ఖాయం. ప్రజాస్వామ్యంలో ప్రజల, కార్మికుల ఆవేదనను విస్మరించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించిన చరిత్ర లేదు

**-వెంక గారి భూమయ్య సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ 9848559863**



వైట్ లేదా బ్రౌన్ రైస్..

# త్వరగా బరువు తగ్గేందుకు ఏది బెస్ట్!

బ్రౌన్ రైస్ అనేది ఒక తృణధాన్యం. దీన్ని ఎక్కువగా పాలిష్ చేయరు కాబట్టి ఇందులో దీనిలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. కాని వైట్ రైస్ విషయానికి వస్తే దీన్ని ఎక్కువగా ప్రాసెస్ చేస్తారు.



కాబట్టి వీటిపై ఉన్న పొరలన్ని తొలగిపోతాయి. ఇది బియ్యాన్ని మృదువుగా, చెడిపోకుండా నిరోధించేలా చేస్తుంది, కానీ పాలిష్ చేసినప్పుడు బియ్యం పై భాగంలో ఉన్న ఫైబర్, ఇతర పోషకాలు తొలగిపోతాయి. బ్రౌన్ రైస్‌లో చాలా తక్కువ కేలరీలు ఉంటాయని ప్రజలు తరచుగా అనుకుంటారు, కానీ అది నిజం కాదు. ఒక గిన్నెడు వండిన బ్రౌన్ రైస్‌లో తెల్ల బియ్యంతో సమానమైన కేలరీలు ఉంటాయి. రెండింటి మధ్యలో తేడా ఏమిటంటే.. బ్రౌన్ రైస్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. దీని వల్ల మీకు త్వరగా ఆకలి వేయదు

**బరువు తగ్గడానికి బ్రౌన్ రైస్ ఎలా సహాయపడుతుంది?**

బ్రౌన్ రైస్ బరువు తగ్గడానికి అనేక విధాలుగా సహాయపడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తుంది. అలాగే ఆకలి బాధలను నివారిస్తుంది. ఇది నెమ్మదిగా జీర్ణమవుతుంది, ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇంకా, బ్రౌన్ రైస్ రక్తంలో చక్కెరను నియంత్రణలో ఉంచుతుంది. రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరిగి ఆపై తగ్గినప్పుడు, ఆకలి మొదలవుతుంది, కానీ బ్రౌన్ రైస్ నెమ్మదిగా శక్తిని అందిస్తుంది, ఇది ఆకస్మిక ఆకలి, కోరికలను తగ్గిస్తుంది. కానీ గుర్తుంచుకోండి, బ్రౌన్ రైస్ మాత్రమే తినడం వల్ల బరువు తగ్గదు. సరైన ఆహారం, వ్యాయామం కూడా చాలా అవసరం.

**వైట్ రైస్ ఎప్పుడూ చెడ్డవి కాదు**

వైట్ రైస్ తినడం వల్ల త్వరగా బరువు పెరుగుతామని చాలా మంది అనుకుంటారు. కానీ ఇది పూర్తిగా నిజం కాదు. తెల్ల బియ్యం సులభంగా జీర్ణమవుతుంది. అలాగే తక్షణ శక్తిని అందిస్తుంది. అనేక ఆసియా దేశాలలో, ప్రజలు ప్రతిరోజూ తెల్ల బియ్యం తింటారు. ఇప్పటికీ వారంతా ఆరోగ్యంగానే ఉంటారు. కారణం సరైన పరిమాణంలో, చురుకైన జీవనశైలి ఉంటే ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. మీరు కూరగాయలు, పప్పుధాన్యాలు, ప్రోటీన్లతో పాటు తెల్ల బియ్యం మితంగా తింటే, దానిని బరువు తగ్గించే ఆహారంలో కూడా చేర్చవచ్చు.



**బరువు తగ్గేందుకు రెండింటిలో ఏది మంచిది?**

మీరు త్వరగా బరువు తగ్గాలనుకుంటే, బ్రౌన్ రైస్ మంచి ఎంపిక అవుతుంది. ఎందుకంటే ఇందులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. అయితే, తెల్ల బియ్యాన్ని ఆరోగ్యకరమైన జీవనశైలి, పుష్కలంగా కూరగాయలు, ప్రోటీన్‌తో పాటు మితంగా తీసుకోవడం వల్ల మీరు బరువు తగ్గవచ్చు. అందువల్ల, రెండింటి మధ్య ప్రత్యామ్నాయంగా తినడం ఉత్తమం. తెల్ల బియ్యం నుండి బ్రౌన్ రైస్‌కి మారడం వల్ల బరువు తగ్గడం తప్పనిసరి కాదు. నిజమైన తేడా మీ రోజువారీ అలవాట్లు, జీవనశైలిపై ఆదారపడి ఉంటుంది

కడుపులో గ్యాస్ సమస్యకు

# భలే విరుగుడు..

**పొద్దున్నే ఇలా చేస్తే చిటికెలో ఉపశమనం!**



గోరువెచ్చని నీళ్లు-నిమ్మరసం: ఉదయం ఖాళీ కడుపుతో ఒక గ్లాసు గోరువెచ్చని నీళ్లు తాగడం వల్ల జీర్ణవ్యవస్థకు 'మేల్కొలుపు' లాంటిది. ఇందులో సగం నిమ్మకాయ పిండి ఈ నీటిని తాగడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపించవచ్చు.

ఇది ఆమ్లతను తగ్గిస్తుంది.

అల్లం టీ.. అల్లంలో జింజెరాల్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. ఒక చిన్న అల్లం ముక్కను నోట్లో వేసుకుని నమలవచ్చు లేదా నీటిలో మరిగించిన అల్లం టీ తాగవచ్చు. ఇది కడుపు కండరాలను సడలిస్తుంది.

వాము - నల్ల ఉప్పు.. ఇది గ్యాస్ కు అత్యంత పురాతనమైన, అత్యంత ప్రభావవంతమైన నివారణ. వాములో ఉండే 'థైమోల్' జీర్ణ రసాలను సక్రియం చేస్తుంది. ఇందు కోసం అర టీస్పూన్ వాము, చిటికెడు ఉప్పును గోరువెచ్చని నీటితో కలిపి తాగాలి.

జీలకర్ర నీళ్లు.. జీలకర్ర లాలాజల గ్రంథులను ఉత్తేజపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందు కోసం ఒక చెంచా జీలకర్రను రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం మరిగించి, వడకట్టి టీ లాగా వేడిగా తాగాలి.

ఇంగువ నీళ్లు.. గ్యాస్ కారణంగా కడుపు నొప్పితో బాధపడుతుంటే ఇలాంటి వారికి ఇంగువ దివ్యౌషధం. గోరువెచ్చని నీటిలో చిటికెడు ఇంగువ కలిపి తాగాలి లేదా ఇంగువ పేస్ట్ లా చేసి నాభి చుట్టూ అప్లై చేయాలి. ఇది చాలా ప్రభావవంతంగా పని చేస్తుంది.

# చెత్తను క్లీన్ చేసే పవర్‌ఫుల్ డిటాక్స్ డ్రింక్!

**ఆధునిక జీవనశైలిలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి డిటాక్స్ పానీయాలు ఎంతగానో ఉపయోగపడతాయి. అటువంటి వాటిలో దాల్చినచెక్క, తేనె డిటాక్స్ డ్రింక్ ఒకటి.. దీనిని దాల్చిన చెక్క పొడి, తేనె, నిమ్మకాయ రసంతో సులభంగా తయారుచేసుకోవచ్చు. ఈ ఆరోగ్యకరమైన పానీయం శరీరంలోని విషపదార్థాలను తొలగించడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. ఈ మిశ్రమంలో ఎన్నో పోషకాలు దాగున్నాయి.. దాల్చినచెక్క-తేనె డిటాక్స్ డ్రింక్.. యాంటీఆక్సిడెంట్లు (పాలిఫెనాల్స్), సిన్నమాల్డిహైడ్ (దాల్చినచెక్కలో), ఫినోలిక్ సమ్మేళనాల (తేనెలో) గొప్ప మూలం.. ఇది జీవక్రియను మెరుగుపరచడం, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడం, వాపును తగ్గించడం, బరువు తగ్గడంలో సహాయపడుతుందని పేర్కొంటున్నారు.**

**దాల్చిన చెక్క తేనె డిటాక్స్ డ్రింక్‌కు కావలసిన పదార్థాలు:**
**దాల్చిన చెక్క పొడి, తేనె, నిమ్మకాయ, నీరు..**



**తయారీ విధానం:**

సిన్నమన్ హనీ డిటాక్స్ తయారుచేయడం చాలా సులభం. ముందుగా, ఒక పాత్రలో తగినంత నీటిని తీసుకుని పొయ్యి మీద పెట్టి బాగా మరిగించాలి. నీరు మరిగిన తర్వాత, దానికి తగినంత దాల్చిన చెక్క పొడిని కలపాలి. నీటి పరిమాణం, దాల్చిన చెక్క ఘాటును బట్టి పొడిని సర్దుబాటు చేసుకోవాలి. దాల్చిన చెక్క పొడి వేసిన తర్వాత మరికొద్దిసేపు మరిగించాలి. అప్పుడే దాల్చిన చెక్కలోని పోషకాలు నీటిలో కలుస్తాయి. ఆ తర్వాత ఈ ద్రావణాన్ని ఒక గ్లాసులోకి వడకట్టుకోవాలి. చివరగా, దానికి కొద్దిగా నిమ్మకాయ రసం, ఒక స్పూన్ తేనెను కలిపి బాగా కలుపుకుంటే వేడివేడి సిన్నమన్ హనీ డిటాక్స్ సిద్ధం అవుతుంది. నిమ్మకాయ, తేనె దాల్చిన చెక్క ఘాటైన రుచిని సమతుల్యం చేస్తాయి.

**ఎప్పుడు తీసుకోవాలి?**

ఈ డిటాక్స్ పానీయాన్ని ఉదయం పూట తీసుకోవడం ఉత్తమం. చాలా మంది ఉదయం టీ లేదా గ్రీన్ టీ తీసుకుంటారు. దాని స్థానంలో ఈ సిన్నమన్ హనీ డిటాక్స్ ను తీసుకోవచ్చు. డిటాక్స్ డైట్‌లో ఉన్నప్పుడు, రోజులో అనేక రకాల డిటాక్స్ టీలను ప్రతి రెండు లేదా మూడు గంటలకు ఒకసారి తీసుకోవాల్సి ఉంటుంది.. అందులో ఇది ఒక రకం. డిటాక్స్ సమయంలో పాలు కలిపిన టీలను నివారించాలి. కాబట్టి పాల బదులు నీటితో తయారుచేసిన ఈ డిటాక్స్ పానీయం అనుకూలంగా ఉంటుంది.

దాల్చిన చెక్క కొద్దిగా ఘాటుగా ఉంటుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ లేదా అల్సర్ సమస్యలతో బాధపడేవారు దీనిని తీసుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అల్సర్ తీవ్రతను బట్టి, వారు దీనిని తక్కువ మోతాదులో లేదా



అప్పుడప్పుడు (రెండు, మూడు రోజులకు ఒకసారి) తీసుకోవాలి. అల్సర్స్ తీవ్రంగా ఉన్నవారు ఈ పానీయాన్ని పూర్తిగా నివారించడం మంచిది. ఏదేమైనా.. ఏదైనా కొత్త ఆహార పదార్థాన్ని డైట్‌లో చేర్చుకునే ముందు వైద్య నిపుణుడిని సంప్రదించడం మంచిది..

**ఎన్నో పోషకాలు..**
**మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు..**

దాల్చిన చెక్క, తేనె, నిమ్మకాయల కలయిక అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దాల్చిన చెక్కలో యాంటీ ఫంగల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడి ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఈ డిటాక్స్ పానీయం శరీరంలోని టాక్సిన్స్‌ను సమర్థవంతంగా తొలగిస్తుంది.. తద్వారా జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే, ఇది రోగనిరోధక శక్తిని కూడా బలోపేతం చేస్తుంది.. శరీరాన్ని వ్యాధుల నుండి రక్షించడానికి సహాయపడుతుంది.

మీరు లైట్ వేసుకుని


# నిద్రపోతున్నారా?

**మనలో చాలామందికి రాత్రిళ్లు చిన్న లైట్ వెలిగించి నిద్రపోయే అలవాటు ఉంటుంది. చిన్నప్పటి భయం వల్ల కావచ్చు, లేక చీకటిలో అసౌకర్యంగా అనిపించడం వల్ల కావచ్చు.. బెడ్ లైట్ వేసుకుని నిద్రించడం చాలా సాధారణం. అయితే మరికొందరికి స్వల్పమైన వెలుతురు కూడా నిద్రను గణనీయంగా దెబ్బతీస్తుంది. "లైట్ ఆన్ చేసి నిద్రపోతే ఏమవుతుంది?" అనే సందేహం చాలా మందికి ఉంటుంది. కానీ పూర్తిగా చీకటిలో నిద్రపోవడం ఎంత ఆరోగ్యకరమో తెలుసుకోవడం కూడా ముఖ్యం.**

**చీకటిగా ఉంటేనే..**

మన శరీరం 24 గంటల జీవ చక్రం అయిన సర్కేడియన్ రిథమ్ ఆధారంగా పనిచేస్తుంది. ఈ అంతర్గత గడియారం నిద్ర, శక్తి స్థాయిలు, హార్మోన్ల ఉత్పత్తి, జీవక్రియ, మానసిక స్థితిని నియంత్రిస్తుంది. చీకటి పడినప్పుడు మెదడు "మెలటోనిన్" అనే నిద్ర హార్మోన్‌ను విడుదల చేయమని శరీరానికి సంకేతం ఇస్తుంది. అదే వెలుతురు ఉన్నప్పుడు, ముఖ్యంగా రాత్రివేళల్లో, మెలటోనిన్ ఉత్పత్తి తగ్గిపోతుంది.





**నిద్ర నాణ్యతపై ప్రభావం..**

కాబట్టి చిన్న దీపం వెలుతురు అయినా సరే, అది మెలటోనిన్ స్థాయిలను తగ్గించి నిద్ర నాణ్యతను ప్రభావితం చేయవచ్చు. దీని ఫలితంగా ఉదయం లేవగానే అలసట, తలనొప్పి, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు ఎదురవుతాయి. కొన్ని పరిశోధనలు రాత్రి వెలుతురులో నిద్రపోవడం శరీర జీవక్రియను మార్చి, బరువు పెరగడానికి లేదా ఊబకాయానికి కారణమవుతుందని సూచిస్తున్నాయి.

**మెదడుకు విశ్రాంతి లేకపోవడంతో..**

మన కనురెప్పలు మూసి ఉన్నప్పటికీ, వెలుతురు మెదడుకు సంకేతాలు పంపగలదు. దీంతో మెదడు పూర్తిగా విశ్రాంతి స్థితిలోకి వెళ్లలేకపోవచ్చు. మెలటోనిన్ తగ్గడం వల్ల నిద్ర మాత్రమే కాదు, ఇతర హార్మోన్ల సమతుల్యత కూడా దెబ్బతింటుంది. తాజా అధ్యయనాలు రాత్రి వెలుతురులో నిద్రపోవడం హృదయ స్పందన రేటు, రక్తపోటుపై కూడా ప్రభావం చూపవచ్చని చెబుతున్నాయి. ముఖ్యంగా మసక నీలి కాంతి (బ్లూ లైట్) శరీర సహజ నిద్ర చక్రాన్ని మరింతగా భంగం కలిగిస్తుంది.

**నిపుణుల సూచన**

అందుకే, మంచి నిద్ర కోసం పడకగదిని సాధ్యమైనంత వరకు చీకటిగా ఉంచడం మంచిది. అవసరమైతే మసకబారిన, వెచ్చని రంగు నైట్ ల్యాంప్ ఉపయోగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. మంచి నిద్ర ఆరోగ్యానికి పునాది.. కాబట్టి చిన్న అలవాట్లలో మార్పులు కూడా పెద్ద ప్రయోజనాలను అందించగలవు.

మౌత్ వాష్ వాడటం వల్ల

## బీపీ,డయాబెటిస్ సమస్యలు వస్తాయా?

హార్వర్డ్ వర్సిటీ స్టడీ ఏం చెబుతోందంటే..?



ప్రతి ఒక్కరు ఉదయం లేచాక పళ్ళు తోముకోవడం అనేది సాధారణ పరిశుభ్రతా అలవాటు. కానీ కొంతమంది పళ్ళను 10-15 నిమిషాలు రుద్దుతూ, అంతేకాకుండా మౌత్ వాష్ కూడా తరచుగా వాడతారు. ఇవి సోషల్ మీడియాలో ప్రోత్సహించే అలవాట్లుగా మారాయి. మనకు రోజుకు రెండు సార్లు పళ్ళు తోముకోవాలని సిఫార్సు చేస్తారు. కానీ, ఎక్కువ మౌత్ వాష్ వాడటం వల్ల కొన్ని సమస్యలు తలెత్తవచ్చని పరిశోధనలు చూపిస్తున్నాయి. నోటిలో మనకు సహాయపడే "మంచి బ్యాక్టీరియా" ఉంటాయి, ఇవి ఆహారంలోని నైట్రేట్లను నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చడానికి సహాయపడతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను విశ్రాంతి తీసుకోవడానికి, రక్తపోటును నియంత్రించడానికి కీలకమైనది.

మంచి బ్యాక్టీరియా చనిపోయి..

తరచుగా యాంటీ-బ్యాక్టీరియల్ మౌత్ వాష్ వాడడం వల్ల ఈ మంచి బ్యాక్టీరియా చనిపోతాయి. ఫలితంగా, అధిక రక్తపోటు, మధుమేహం (డయాబెటిస్) వచ్చే అవకాశం పెరుగుతుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయం దాదాపు 1,000 మందిని మూడు సంవత్సరాల పాటు పరిశీలించిన ఒక అధ్యయనంలో, రోజుకు రెండు సార్లు మౌత్ వాష్ వాడిన వారికి ప్రీడయాబెటిస్ లేదా డయాబెటిస్ వచ్చే ప్రమాదం 55% ఎక్కువగా ఉన్నట్టు తేలింది. మరొక పరిశోధనలో, అదే అలవాటు ఉన్నవారికి అధిక రక్తపోటు ప్రమాదం రెట్టింపు అయినట్లు కనుగొన్నారు.

ఏది ప్రయోజనం..?

ముఖ్యంగా, క్లోర్‌హెక్సిడైన్ వంటి బలమైన యాంటీ-బ్యాక్టీరియల్ మౌత్ వాష్‌లు వైద్య సలహా మేరకు మాత్రమే వాడాలి. సాధారణ ఫ్లోరైడ్ మౌత్ వాష్ లేదా బెటాడిన్ మౌత్ వాష్ రోజూ ఉపయోగించవచ్చు; ఇవి మంచి బ్యాక్టీరియాకు హాని చేయవు. తదుపరి సూచనల ప్రకారం, నోటిని శుభ్రం చేయడానికి.. రోజుకు రెండు సార్లు పళ్ళు తోమడం, ఫ్లాసింగ్ చేయడం, మౌత్ వాష్‌ను వైద్య సూచనల ప్రకారం మాత్రమే వాడడం.. ఈ మూడు అలవాట్లతో నోటి పరిశుభ్రతను రక్షించడం, అలాగే హృదయ ఆరోగ్యం, రక్తపోటు, మధుమేహ నియంత్రణలో సహాయపడుతుంది.

# బంగారం ధరలు పరుగులు..

## కారణం చెప్పేసిన నిర్మలా సీతారామన్.. రీజన్ ఏంటంటే..?



అంతర్జాతీయంగా అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు, ఫెడ్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీ రేట్లలో కోత విధించనుందనే వార్తల క్రమంలో పసిడి ధరలు మళ్లీ ఎగిసిపడ్డాయి.


సోమవారం గోల్డ్, సిల్వర్ రేట్లు ఒక్కసారిగా పెరిగాయి. అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బంగారం రేట్లు పెరుగుతున్నట్లు మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా ఉన్న కేంద్ర బ్యాంకులు బంగారు నిల్వలను పెంచుకుంటున్నాయి. ఇది కూడా పసిడి ధరల పెరుగుదలకు కారణమవుతోంది. ఈ క్రమంలో బంగారం ధరలపై పెరుగుదలపై కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు.

కారణం చెప్పిన నిర్మలమ్మ

బంగారం ధరలు పెరగడానికి నిర్మలా సీతారామన్ కారణం చెప్పేశారు. కేంద్ర బ్యాంకులు గోల్డ్‌ను పెద్ద మొత్తంలో కొనుగోలు చేస్తుండటమే ధరల పెరుగుదలకు కారణంగా తెలిపారు. ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉంచుకునేందుకు కేంద్ర బ్యాంకులు బంగారాన్ని భారీగా కొనుగోలు చేస్తున్నాయి. దీని కారణంగానే పెరుగుతున్నట్లు ఆమె తెలిపారు. అలాగే పండుగ సమయాలు, పెళ్లిళ్ల సీజన్ వల్ల డిమాండ్ పెరగడం కూడా ధరల పెరుగుదలకు కారణమని తెలిపారు. అటు పసిడి ధరల పెరుగుదలను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని, ఆర్బీఐ కూడా పర్యవేక్షిస్తోందని తెలిపారు. బంగారం దిగుమతులు ఆందోళకర స్థాయిలో లేవని, ఆర్బీఐ నిరంతరం పరిశీలిస్తోందని అన్నారు. కరెంట్ ఖాతా లోటు నిర్వహించదగ్గ స్థాయిలోనే ఉందని పేర్కొన్నారు. కొన్ని పరిమితుల్ని అధిగమించినట్లేనని పేర్కొన్నారు.

రూ.2 వేలు పెరిగిన బంగారం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా పలు దేశాలపై 15 శాతం సుంకాలు విధించారు. దీని వల్ల బంగారం రేట్లపై ప్రభావితం చూపిస్తున్నాయి. అటు హైదరాబాద్‌లో సోమవారం 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,61,350 వద్ద కొనసాగుతోంది. నిన్నటితో పోలిస్తే రూ.2 వేలు పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రేటు రూ.1,47,900 వద్ద ట్రేడవుతోంది. నిన్నటితో పోలిస్తే రూ.1900 మేర పెరిగింది. అటు విజయవాడ, విశాఖపట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక చెన్నైలో రూ.1.62 లక్షల వద్ద బంగారం కొనసాగుతోంది. పెళ్లిళ్ల సీజన్ వేళ బంగారం ధరలు పెరగడం కొనుగోలుదారులకు పెద్ద భారంగా మారింది. పెళ్లిళ్ల సమయంలో బంగారానికి డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. వధూవరులు కానుకగా ఇచ్చి పుచ్చుకోవడం జరుగుతుంది. అటు వెండి ధరలు ఒకేసారి రూ.10 వేలు పెరిగాయి. నిన్న రూ.2.90 లక్షలుగా ఉండగా.. ఇవాళ రూ.3 లక్షల మార్క్‌కు చేరుకున్నాయి.




# దేశీయ సూచీలకు లాభాలు..

## ఈ రోజు టాప్ స్టాక్స్ ఇవే..

అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాల నేపథ్యంలో దేశీయ సూచీలు తీవ్ర ఒడిదుడుకులకు లోనయ్యాయి. లాభాలతో ప్రారంభమై భారీ నష్టాల్లోకి వెళ్లిపోయాయి. చివరకు మళ్లీ లాభాలతో రోజును ముగించాయి. అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలో నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. అయితే ఆటో, ఎఫ్ఎమ్‌సీజీ, పీఎస్‌యూ బ్యాంకింగ్ రంగాల్లో కొనుగోళ్లు సూచీలను ముందుకు నడిపించాయి. దీంతో రోజంతా ఒడిదుడుకులకు లోనైన సెనెక్స్, నిఫ్టీ లాభాలతో రోజును ముగించాయి .

గత సెషన్ ముగింపు (82,814)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది.




అయితే మధ్యాహ్నం తర్వాత సానుకూల వార్తలు రావడంతో లాభాల్లోకి దూసుకొచ్చింది. ఇంట్రాడే కనిష్ఠంతో పోల్చుకుంటే 500 పాయింట్లకు పైగా లాభపడింది. చివరకు సెన్సెక్స్ 479 పాయింట్ల లాభంతో 83,294 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 141 పాయింట్ల లాభంతో 25,713 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్, నిఫ్టీలో ఇండియన్ బ్యాంక్, కమిన్స్, సీమన్స్, అదానీ పోర్ట్స్, భారత్ ఫోర్జ్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి (ఒఘ్రుతీవ ఝతీనెవ్ అవఞం). ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్, యూపీఎల్, ఏయూ స్మాల్ ఫైనాన్స్, డిక్సన్ టెక్నాలజీస్, కోఫోర్జ్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 92 పాయింట్లు ఆర్జించింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 258 పాయింట్లు దిగజారింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 90.88గా ఉంది

ఒడిశాలో ఆర్‌బీఐ

## రెండో డేటా కేంద్రం

**న్యూఢిల్లీ:** దేశ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక డేటా పరిరక్షణ కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మరిన్ని చర్యలు చేపట్టింది. ఇందుకోసం ఒడిశాలోని భువనేశ్వర్ వద్ద అత్యంత భద్రతా ఏర్పాట్లతో కూడిన రెండో ప్రత్యేక డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. అత్యంత వ్యూహాత్మకంగా ఆర్‌బీఐ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని భావిస్తున్నారు. ఈ కేంద్రంలో ఆర్‌బీఐ కరెన్సీ నిర్వహణ, చెల్లింపులు, సెటిల్‌మెంట్ కార్యకలాపాలు, రెగ్యులేటరీ డేటా, విశ్లేషకులు, అధికారుల విధులకు అవసరమైన కీలక కంప్యూటర్ వ్యవస్థలను ఏర్పాటు చేసింది.

ఎందుకంటే?

ముంబైలో ఇప్పటికే ఆర్‌బీఐ ప్రత్యేక డేటా కేంద్రాన్ని నిర్వహిస్తోంది. చైనా లేదా పాక్ ఈ కేంద్రంపై దాడి చేస్తే ఈ కేంద్రంలోని దేశ ఆర్థిక లావాదేవీలు, చెల్లింపులకు సంబంధించిన కీలక డేటాతో పాటు అందుకు సంబంధించిన మౌలిక సదుపాయాల వ్యవస్థలు కూడా




తుడిచి పెట్టుకుపోయే ప్రమాదం ఉంది. ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకే ఆర్‌బీఐ భువనేశ్వర్ సమీపంలో ఈ కీలక డేటా కేంద్రాన్ని ఏర్పాటు చేసిందని భావిస్తున్నారు.

# బ్రహ్మోత్సవాలకు ధర్మపురి సన్నద్ధం

## ఏర్పాట్లు పూర్తి - భక్తులకు విస్తృత సౌకర్యాలు – ఈవో సంకటాల శ్రీనివాస్

**ధర్మపురి ఫిబ్రవరి 23 (నినాదం)**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం నవ నారసింహ క్షేత్రాలలో ఒకటైన ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఈనెల 27వ తేదీ నుంచి మార్చి 11 వరకు జరగనున్న వార్షిక బ్రహ్మోత్సవాల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు. గత సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత సమగ్రంగా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఉత్సవాల నేపథ్యంలో ప్రధాన దేవాలయం, అనుబంధ ఆలయాలు, రెండు రాజగోపురాలు, బ్రహ్మపుష్కరిణి (కొనేరు) ప్రాంతాలకు రంగులు, వేయించగా పనులు ముగింపు దశకు చేరుకున్నాయని చెప్పారు. కళ్యాణోత్సవ వేదికతో పాటు ముఖ్య ప్రాంతాల్లో ప్రత్యేక అలంకరణ చేపట్టినట్లు వెల్లడించారు. భక్తుల సౌకర్యార్థం గోదావరి తీరంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశామని ఈవో తెలిపారు. మహిళల కోసం అదనపు వస్త్ర మార్పిడి గదులు సిద్ధం చేశారు. దేవాలయం లోపల, వెలుపల ప్రత్యేక దర్శన వరుసలు, టికెట్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవాల ప్రచారం కోసం





ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ , నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని నాందేడ్ వరకు గోడపత్రాలు, కరపత్రాలు పంపిణీ చేశారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రచార ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీటి సదుపాయం కల్పించేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు ఈవో వెల్లడించారు. దాతల సహకారంతో మజ్జిగ పంపిణీ చేస్తామని, అధిక మొత్తంలో లడ్డు, పులిహోర ప్రసాదాలను సిద్ధం చేసి విక్రయానికి ఉంచనున్నట్లు చెప్పారు.



స్థానిక రైస్ మిల్లర్లు, వర్తక సంఘాలు , దాతల సహకారంతో బ్రహ్మోత్సవాల్లో ఉచిత అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. భద్రతా చర్యలలో భాగంగా దేవాలయ పరిసరాలు, గోదావరి తీర ప్రాంతం, పట్టణ ప్రధాన కూడళ్లలో 70 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు శాఖతో సమన్వయం చేస్తూ ఉత్సవాలు సాఫీగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. భక్తులు బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి దర్శనం పొందాలని కోరారు.



# పసిపిల్లలకు పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన మున్సిపల్ చైర్మన్

**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం)**

పట్టణ అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రాన్ని సోమవారం ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు. చిన్నారులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వంట విధానం, పరిశుభ్రత, పోషకాహార పట్టిక అమలు విధానం తదితర అంశాలను స్వయంగా పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటించిన చైర్మన్ వారి ఆరోగ్య స్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వస్తున్న పసిపిల్లలకు సమయానికి, నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహారం సరైన మోతాదులో, పరిశుభ్ర వాతావరణంలో వండి అందించాలని, పిల్లల ఆరోగ్యం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. అంగన్వాడి టీచర్ ఆయామ్మలతో సమావేశమై చిన్నారుల బరువు, ఎత్తు కొలతలు, ఆరోగ్య రికార్డులు సక్రమంగా నమోదు చేస్తున్నారా అనే విషయాన్ని తెలుసుకున్నారు. గర్భిణి స్త్రీలు, బాలింతలకు అందించే పోషకాహారం కూడా నాణ్యతతో ఉండాలని, కేంద్రానికి వచ్చే ప్రతి లబ్ధిదారునికి పూర్తి స్థాయిలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలనీ ఆదేశించారు.

అంగన్వాడీ భవనం పరిశుభ్రత, తాగునీటి



సదుపాయం, శౌచాలయాల నిర్వహణ, వంటగది పరిస్థితి తదితర అంశాలను పరిశీలించి అవసరమైన మరమ్మతులు ఉంటే వెంటనే నివేదించాలని సూచించారు. పిల్లల భవిష్యత్తు ఆరోగ్యవంతంగా ఉండాలంటే బాల్యంలోనే సరైన పోషకాహారం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ చుంచు రమ చింతల శ్రీనివాస్, శ్రావణ్ కుమార్, శ్రీనివాస్ ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు తదితర ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. వారు కూడా అంగన్వాడీ సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పిల్లల సంక్షేమం కోసం నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని తెలిపారు. పిల్లల ఆరోగ్యం, పోషణ, శ్రేయస్సు పట్ల మున్సిపల్ యంత్రాంగం కట్టుబడి ఉందని, అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాలల అభివృద్ధికి పునాది వంటివని చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆకస్మిక తనిఖీలు కొనసాగిస్తూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత తీసుకువస్తామని స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు చైర్మన్ ఈ పర్యటనను అభినందిస్తూ చిన్నారుల సంక్షేమం పట్ల చూపుతున్న శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

# సుడా అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం


## నాణ్యతతో వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు, సుందరీకరణకు ప్రాధాన్యం: సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం)**

సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్ కలిసి ఇంజనీరింగ్ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో చేపడుతున్న పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తై పెండింగ్‌లో ఉన్న పనులను వెంటనే ప్రారంభించి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారులు, కూడళ్లు, డివైడర్ల సుందరీకరణకు ప్రాధాన్యం ఇవ్వాలని చెప్పారు. వర్టికల్ గార్డెన్లు, కూడళ్ల అభివృద్ధి, పార్కుల పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు.ఐడిఎస్ఎంటీ



ప్రాంతంలో మిగిలిన పనులను వారం రోజుల్లో పూర్తి చేయాలని, ఫుడ్ కోర్టు పనుల శంకుస్థాపనకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. డివైడర్ల మధ్య కుండీల్లో పూల మొక్కలు నాటి నగర సౌందర్యాన్ని పెంపొందించాలన్నారు. ఎన్టీఆర్ విగ్రహం కూడలితో పాటు కొత్తగా అభివృద్ధి చేయనున్న కూడళ్లకు రూపకల్పన సిద్ధం చేయాలని ఆదేశించారు. రాజీవ్ చౌక్, యూనివర్సిటీ ముందు జ్యోతిబా పూలే కూడలి పనులను త్వరగా పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ శివానంద్, డిఈ రాజేంద్ర ప్రసాద్, ఏఈలు సతీష్‌లు, వర్క్ ఇన్స్పెక్టర్ అజ్మల్ తదితరులు పాల్గొన్నారు.



# బేతిగల్‌లో ఘనంగా భూలక్ష్మి బ్రహ్మోత్సవాలు

**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం)**

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో భూలక్ష్మి , మహాలక్ష్మి , పోచమ్మ దేవతల ప్రతిష్టాపన ప్రథమ వార్షికోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం నాటి రెండో రోజు వేడుకల్లో భాగంగా అర్చకులు నరసింహచార్యుల ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యహవాచనం, రక్షాబంధనం, అంకురార్పణ మరియు మండప ఆరాధన వంటి ప్రత్యేక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. గ్రామ ఆడబిడ్డలు, మహిళలు మంగళహారతులతో తరలివచ్చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహా అన్నదాన ప్రసాదరణ నిర్వహించారు, ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు




# తెలంగాణలో ప్రత్యామ్నాయ శక్తిగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్

## జిల్లా పరిషత్ ఎన్నికలే తదుపరి లక్ష్యం
## రాష్ట్ర కమిటీ సమావేశంలో అంబటి జోజి రెడ్డి వెల్లడి

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం)**

కరీంనగర్‌లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తెలంగాణ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగబోతుందని పార్టీ రాష్ట్ర కన్వీనర్ అంబటి జోజి రెడ్డి స్పష్టం చేశారు. పట్టణంలోని మైత్రి హోటల్‌లో నిర్వహించిన ఈ సమావేశానికి ఆర్ వి . ప్రసాద్ అధ్యక్షత వహించగా, వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఒక మున్సిపాలిటీతో పాటు 33 స్థానాల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించడం ప్రజల్లో పెరుగుతున్న ఆదరణకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ ఉత్సాహంతో రాబోయే పరిషత్ ఎన్నికల్లో మరింత ప్రభావవంతంగా ముందుకు సాగుతామని తెలిపారు.రాష్ట్రంలో రాజకీయ అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ ఆలోచనల ఆధారంగా సమసమాజ స్థాపన లక్ష్యంగా పార్టీ పని చేస్తోందన్నారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శిస్తూ, ప్రధాన ప్రతిపక్షం భారత్ రాష్ట్ర సమితి, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కూడా ప్రజా సమస్యల కంటే పార్టీ బలోపేతంపైనే దృష్టి పెట్టాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాల ద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానాలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో కేంద్ర కమిటీ సభ్యులు తేజ్ దీపరెడ్డి, రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాజుగౌడ్, రాములు యాదవ్, అంద బీరన్న, బత్తుల మధు ప్రకాష్, హకీమ్ నవీద్, సత్యరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత పొనగంటి మధు జన్మదిన వేడుకలు

## శివాలయంలో అన్నదానం అనాథశ్రమంలో వేడుకలు

**జమ్మికుంట, ఫిబ్రవరి 23 (నినాదం)**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ ఏడవ వార్డు అధ్యక్షుడు పొన్నగంటి మధు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కొత్తపల్లి లోని స్పందన అనాథశ్రమంలో పిల్లలకు



పండ్లు స్వీట్లు బియ్యం తో పాటు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు మాట్లాడుతూ, అన్నా అంటే నేను ఉన్నాను అని అందరికీ అందుబాటులో ఉండే మంచి మనసున్న వ్యక్తి మధు అని అన్నారు. అలాంటి వ్యక్తి జన్మదిన వేడుకలు అనాధాశ్రమంలోని పిల్లల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి రాకేష్ ఆకుల సాయి ఎడ్ల బిక్షపతి సాయిని శ్రవణ్ కుమార్ ప్రకాష్ రాజేష్ బబ్లు అజయ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# రజక కుటుంబంపై దాడి హేయమైన చర్య

## పసిపాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

### బీసీ సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



**జమ్మికుంట ఫిబ్రవరి 23 (నినాదం)**

రజక కుటుంబంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జమ్మికుంటలో రజక సంఘం ఆధ్వర్యంలో భారీ నిరసన తెలపడంతోపాటు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నాగర్ కర్నూల్ మండలం కుమ్మెర మల్లన్న జాతరలో రజక కుటుంబంపై అమానుషంగా దాడి చేసి, రెండు నెలల పసికందు మృతికి కారణమైన అగ్రకుల అహంకారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రజక సంఘం నాయకులు రవీందర్ డిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద రజక సంఘ నాయకులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. అమానుష దాడిని ఖండించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ, మల్లన్న దర్శనం కోసం వెళ్లిన చాకలి చంద్రకళ కుటుంబాన్ని అడ్డుకోవడం సభ్య సమాజం తలదించుకోవాల్సిన విషయమని మండిపడ్డారు. కులం పేరుతో దూషిస్తూ, ఆలయంలోకి ప్రవేశం లేకుండా అడ్డుకోవడమే కాకుండా, ఎదురు తిరిగినందుకు కుటుంబ సభ్యులపై విచక్షణారహితంగా దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఈ దాడిలోనే రెండు నెలల పసికందు మరణించడం అత్యంత విషాదకరమని, దీనికి బాధ్యులైన వారిపై హత్య కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.బాధిత కుటుంబం ఫిర్యాదు చేయడానికి వెళ్తే, కనీసం కేసు నమోదు చేయకుండా వారిని వేధించిన పోలీసుల తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి, నిందితులకు కొమ్ముకాసిన పోలీసు అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు మరియు నిందితులు జైలుకు వెళ్లే వరకు రజక సమాజం పోరాటాన్ని ఆపదని ఆయన హెచ్చరించారు. ఈ అన్యాయానికి వ్యతిరేకంగా యావత్తు రజక లోకం ఏకమై బాధిత కుటుంబానికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో రజక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిపాక సారయ్య, నాయకులు వరగంటి సదానందం వాసాల రామస్వామి, బుడిగే శ్రీకాంత్ కోడిగూటి మొగిలి, తిరుపతి ,శ్రీను శంకర్ ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



# కరీంనగర్ రూరల్‌లో 14 మంది బైండోవర్

## అక్రమ ఇసుక రవాణా, మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వారిపై చర్యలు
## కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ రూరల్, ఫిబ్రవరి 23(నినాదం)**

వివిధ కేసుల్లో మొత్తం 14 మందిని బైండోవర్ చేసినట్లు కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.ఇటీవల అక్రమ ఇసుక రవాణా చేస్తూ పట్టుబడిన సుల్తానాబాద్ మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన కన్నం అనిల్, బండారి రాజు, వడ్లకొండ రాజ్‌కుమార్, సిలివేరి శ్రీకాంత్, దర్శనాల లక్ష్మణ్, అలాగే మానకొండూరు మండలం రాఘవపూర్‌కు చెందిన తిట్ల అనిల్, వెల్ది గ్రామానికి చెందిన ఆరెల్లి సాయికుమార్‌ను అధికారుల ముందు హాజరు పరిచి బైండోవర్ చేశారు.అదేవిధంగా మద్యం మత్తులో ప్రజలకు ఇబ్బందులు కలిగించిన వనపర్తి వంశీకృష్ణ, చాడ రామచంద్రారెడ్డి, ఆవుల శివ గణేష్, చింతల మనోజ్‌కుమార్, మర్రి భరత్ చంద్ర, చిలుముల సాకేత్ రామ్, శనిగారపు ప్రణీత్‌లను కూడా తహసీల్దార్ సమక్షంలో ఒక్కొక్కరిని లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేసినట్లు తెలిపారు.ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ ఏ. నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# ప్రజావాణి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకోండి

## దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వాలి: అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం)**

ప్రజావాణి ద్వారా అందుతున్న దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆమెతో పాటు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ దరఖాస్తులు స్వీకరించారు.కొన్ని వినతులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం 367 దరఖాస్తులు అందగా, వాటిలో అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థకు 41, గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన 37 దరఖాస్తులు వచ్చాయి.



ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ బాబు, ఏవో సుధాకర్ సహా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ప్రతిభ చాటిన ప్రణయ్ కుమార్

## ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం)**

మిర్యాలగూడలో ఫిబ్రవరి 23, 2026న నిర్వహించిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎంపిక పోటీల్లో 80,85 కిలోల విభాగంలో ప్రణయ్ కుమార్ విశిష్ట ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ పోటీలకు అర్హత సాధించాడు. శ్రీకృష్ణ శారీరక విద్యా విభాగం, శ్రీనాధపురం అనముల కళాశాల తరఫున పాల్గొన్న ఆయన ప్రతిభతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మార్చి 2వ తేదీ నుండి పంజాబ్ రాష్ట్రంలో జరిగే ఆల్ ఇండియా యూనివర్సిటీ బాక్సింగ్ పోటీల్లో ప్రణయ్ కుమార్ పాల్గొననున్నాడు.ఈ సందర్భంగా కరీంనగర్ విభాగ అధికారి శ్రీనివాస్ గౌడ్, టీజీవో జిల్లా అధ్యక్షుడు మడిపల్లి కాళీచరణ్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు జి. సత్యనారాయణ, కార్యదర్శి కొత్తకొండ సంపత్ కుమార్, బాక్సింగ్ బాధ్యులు జి. మురళి, గోల్కొండ శ్రీరామ్, పృథ్వీరాజ్ తదితరులు అభినందనలు తెలిపారు.

# వేసవిలో తాగునీటి సమస్యల నివారణకు ప్రత్యేక చర్యలు

## మానేరు జలాశయం శుద్ధీకరణ కేంద్రాన్ని పరిశీలించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**కరీంనగర్, ఫిబ్రవరి 23(నినాదం)**

వేసవి కాలంలో నగర ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా నగరపాలక సంస్థ సమగ్ర కార్యాచరణ చేపట్టిందన్నారు. ఈ సందర్భంగా మానేరు డ్యాం సమీపంలోని నగరపాలక సంస్థ నీటి శుద్ధీకరణ కేంద్రాన్ని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. శుద్ధీకరణ కేంద్రంలోని 14, 34, 35 మిలియన్ లీటర్ల సామర్థ్య గల పంప్ హౌస్‌లు, మోటార్ పంపులు, ఫిల్టర్ బెడ్ల పనితీరును సమీక్షించారు. వాల్వ్ లీకేజీలు, మరమ్మత్తులు వంటి అంశాలపై అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిల్టర్ బెడ్‌లలో సముచిత క్లోరీనేషన్ ప్రక్రియ నిర్వహించి సురక్షితమైన తాగునీరు అందించాలని సూచించారు.హై లెవల్ నీటి నిల్వ ట్యాంక్‌ను కూడా సందర్శించి, మోటార్ పంపుల పనితీరును పరిశీలించారు. ఎక్కడా సరఫరాలో అంతరాయం కలగకుండా పర్యవేక్షణ కట్టుదిట్టం చేయాలని ఆదేశించారు. నగరంతో పాటు విలీన గ్రామాలకు ప్రతిరోజూ తాగునీరు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.మానేరు జలాశయంలో నీటిమట్టం 7 టీఎంసీలకు చేరుకున్న నేపథ్యంలో, అదే స్థాయిలో నీటి వినియోగాన్ని నిర్వహించాలని సాగునీటి అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. వేసవి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రూ.49 లక్షలు కేటాయించి టెండర్ ప్రక్రియ ప్రారంభించినట్లు తెలిపారు. అవసరమైతే అద్దె బావులు, ట్యాంకర్ల ద్వారా కూడా నీటి సరఫరా చేపడతామని చెప్పారు. అమృత్ పథకం ద్వితీయ దశలో విలీన గ్రామాల్లో పైపులైన్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. ప్రస్తుతం మూడు ఫిల్టర్ బెడ్‌లు వినియోగంలో ఉండగా, మరో 10 మిలియన్ లీటర్ల సామర్థ్య గల ఫిల్టర్ బెడ్ పునరుద్ధరణ పనులు మార్చిలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురానున్నట్లు కమిషనర్ తెలిపారు. నాలుగు ఫిల్టర్ బెడ్‌లు పూర్తి స్థాయిలో పనిచేస్తే నగరానికి తాగునీటి ఇబ్బందులు ఉండవని చెప్పారు.

గ్రావిటీ ద్వారా నీరు తేవడంలో సమస్యలు తలెత్తుతున్నందున నాలుగు బూస్టర్ పంపులను



ప్రారంభించి ముడి నీటిని శుద్ధీకరణ కేంద్రానికి తరలించనున్నట్లు తెలిపారు. ప్రతి వేసవిలో అమలు చేసే ప్రత్యామ్నాయ సరఫరా విధానాన్ని ఈసారి కూడా అనుసరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వేసవి నేపథ్యంలో ప్రజలు తాగునీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని కమిషనర్ సూచించారు. నగర వ్యాప్తంగా లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మత్తులు చేపట్టడంతో పాటు సిబ్బంది కొరతను కూడా త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాసం గణేష్, డీఈ దేవేందర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల విధులు అధికారాలపై శిక్షణ కార్యక్రమం

**జమ్మికుంట ఫిబ్రవరి 23 (నినాదం)**

జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయము సమావేశం మందిరంలో సోమవారం నూతనంగా ఎన్నిక కాబడిన వార్డు సభ్యులకు వారి యొక్క అధికారాలు విధులు బాధ్యతలు విషయమై ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి శిక్షణ కార్యక్రమంలో గ్రామ పంచాయతీకి అందుబాటులో ఉన్న నిధులు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర



ప్రభుత్వం నుండి విడుదల కాబడి నిధులు ఎలా ఖర్చు చేయాలి, ప్రభుత్వ నియమనిబంధన ప్రకారం ఏ విధమైన పనులు చేపట్టాలి గ్రామంలో అభివృద్ధి పనులు జరగాలంటే వార్డు సభ్యుల విధులు బాధ్యతలు ఏ విధంగా ఉంటాయి అనే పూర్తి వివరాలు సోమవారం నుంచి అనగా 23 నుండి ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించ బడుతుందని ఎంపీడీవో తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో టి ఓ టి గుర్రం రాములు బి వెంకటేశ్వర్లు మండల పంచాయతీ అధికారి జమ్మికుంట మండలంలోని 20 గ్రామాల వార్డు సభ్యులు హాజరు అయ్యారు.

# ఘనంగా ముగిసిన ఇలేగాం జాతర ఉత్సవాలు

**ఆలయంలో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పటేల్**

**నిర్మల్ ప్రతినిధి, ( భైంసా) ఫిబ్రవరి23.( నినాదం):** భైంసా మండలం లోని ఇలేగాం గ్రామం లో సోమవారం బాపూజీ మహారాజ్ జాతర ఉత్సవాలు ఘనంగా ముగిసాయి. అది, సోమవారాల్లో రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరిగాయి. జాతర కు మహా రాష్ట్ర తో పాటు పరిసర గ్రామాల నుండి భక్తులు తరలి వచ్చారు. ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ బాపూజీ మహారాజ్ ఆలయం లో పూజలు నిర్వహించారు. సంస్థాన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. జాతర లో వెలిసిన దుకాణాలు రంగుల రాట్నలతో జాతర కళ కొట్టొచ్చినట్లు ఆగుపడింది. రెండు రోజుల పాటు సంస్థాన్ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. ఎమ్మెల్యే వెంట బిజెపి పట్టణ అధ్యక్షులు రావుల రాము, మాజీ ఎం. పి పి. రజాక్, బిజెపి



మండల అధ్యక్షురాలు దేగాం సర్పంచ్ సిరం సుష్మరెడ్డి, మహాగాం సర్పంచ్ రాకేష్, స్థానిక సర్పంచ్ సిరం రాజమణి శ్రీనివాస్, నాయ



కులు గంగప్రసాద్, లింగన్న, ఉప సర్పంచ్ శ్రీనివాస్, ప్రముఖ పూజారులు ప్రముఖ వైద్యులు సుధాకర్, గ్రామ పెద్దలు ఉన్నారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 23( నినాదం) :** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని,ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తుల ను స్వీకరించారు.ఎలిగేడు మండలం బుర్హాన్ మియాపేట్ గ్రామానికి చెందిన బి.సదయ్య తాను భూమి లేక కొంతమంది దగ్గర్నుంచి 185,187 సర్వర్ నెంబర్ లో గల 39 గుంటల అసైన్మెంట్ భూమి కొను గోలు చేశానని,తనయందు దయ తలిచి తన పేరు మీద పట్టా చేయ గలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎలిగేడు తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.మంచిర్యాల జిల్లా మందమర్రి గ్రామానికి చెందిన నంది పుష్పలత శాంతినగర్ ఐ.టి.ఐ కాల నీ వీధి రోడ్డుపై ఇదివరకు ఫిర్యాదులు ఉన్నప్పటికీ చాటు మార్గంగా అక్ర మ నిర్మాణాలు జరుగుతున్నాయని వాటిని తొలగించాలని కోరుతూ దరఖా స్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ పెద్దపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఓదెల మండలం నాంసానిపల్లి గ్రామానికి చెందిన వి.పైడయ్య,తమ తండ్రి మరణించి మూడు సంవత్సరాలు అవుతుందని,వారి పేరు మీద ఉన్న పట్టా భూమి కి పట్టా పుస్తకం లేనందున జారీ చేయాలని, కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో
## షోటా ఖాన్ విద్యార్థుల ప్రతిభ



**మంథని ఫిబ్రవరి 23( నినాదం) :** రాష్ట్ర స్థాయి సీఎం కప్ కరాటే పోటీలలో మంథని జే కే షోటా ఖాన్ కరాటే విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారు. ఈనెల 21 నుండి 23 వరకు హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న సీఎం కప్ పోటీలలో మంథని చెందిన విద్యార్థులు ఇన్స్ట్రక్టర్ కొండ్ర నాగరాజ్ ఆధ్వర్యంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. ఇంద్రాణి సీనియర్ కుమితే విభాగంలో సిల్వర్ బహుమతి, దేవాన్ష్ జూనియర్ కుమితే విభాగంలో సిల్వర్ బహుమతి సాధించారు. గెలుపొందిన క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం రూ. 15, 000 నగదు ప్రోత్సాహం అందించారు. విద్యార్థులను జేకే షోటాఖాన్ సౌత్ జోన్ ఇంచార్జి రాపోలు సుదర్శన్, తెలంగాణ స్టేట్ ఉపాధ్యక్షులు నూకల బానయ్య, తెలంగాణ పేటా ఉపాధ్యక్షుడు కొమురోజు శ్రీనివాస్, పెద్దపెల్లి జిల్లా కరాటే మాస్టర్లు అభినందించారు.

## మద్యం దుకాణానికి.. నో పార్కింగ్



**రహదారిపైనే వాహనాలు**

**మంచిర్యాల, ఫిబ్రవరి 23 (నినాదం):** మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని శ్రీరాంపూర్ ఆర్కే-6 ఏరియాలోని మద్యం దుకాణంకు వచ్చే వారికి పార్కింగ్ స్థలం లేదు. యజ మాని సైతం పార్కింగ్ స్థలం ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రధాన రహదారిపై వాహనాలు నిలుపుతున్నారు. నిత్యం ఆర్టీసీ బస్సులు, వాహనాల రాకపోకలు రద్దీగా ఉంటున్న ఈ ప్రదేశం అక్రమ పార్కింగ్ తో వాహన దారులు గందరగోళ పరిస్థితి నెలకొన్నది.దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బం దులు తలెత్తుతున్నాయి. నివాసాల సమపంలో మహిళలు ఆ ప్రదేశం గుండా నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు గతంలో మద్యం దుకాణం తొలిగించాలని మహిళలు ఆందోళన చేసిన అధికారులు పట్టించుకోలేదు రహదారిపై వాహనాలు నిలుపడంతో ప్రమాదం పొంచి ఉంది. ఎప్పుడైన ప్రమాదం జరిగే అవకాశం ఉంది. మద్యం దుకాణం యజమానులు శ్రీరాంపూర్ పోలీసులు వచ్చినప్పుడు మాత్రం వాహనాలు రోడ్డుపై లేకుం డా చూస్తున్నారు. తర్వాత పట్టించుకోకపోవ డంతో వాహనాలు రహదా రిపై ఇష్టం వచ్చినట్టు నిలుపుతున్నారు. ప్రమాదాలు జరుగకముందే అధికారులు స్పందించి రోడ్డుపై వాహనాలు నిలుపకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## రానున్న గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ ప్రతినిధి, ఫిబ్రవరి23 (నినాదం):** రానున్న గోదావరి నది పుష్కరాలకు తగిన ఏర్పాట్లు చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సోమవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ గోదావరి నది పుష్కరాల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, రాబోయే గోదా వరి నది పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. ఇదివరకే సంబంధిత అధికారులు అందరితో, పుష్కరాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించినట్లు వివరించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయం, పుష్కర ఘాట్ వద్దకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ప్రతి పుష్కర ఘాట్ వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ఘాట్ ల నిర్మాణం, నీటి వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్ తదితర వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ వీసీలో డిపిఓ శ్రీనివాస్, నీటిపారుదల ఈఈ అనిల్, జెడ్పీ సీఈవో గోవింద్, ఈఈ ఆర్ డబ్ల్యుఎస్ సందీప్, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.




## అక్రమంగా నిర్మించిన సీసీ రోడ్డును తొలగించాలి

**ప్రజావాణిలో కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన బాధితుడు**

**నిబంధనలకు విరుద్ధంగా.. తీర్మానం లేకుండా నా సొంత భూమిలో రోడ్డు వేశారు**

**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 23 (నినాదం) :** ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా నా సొంత భూమిలో వేసిన సీ.సీ రోడ్డును వెంటనే తొలగించాలని, జూలపల్లి మండలం పెద్దపూర్ గ్రామానికి చెందిన ఇస్కిల్ల నవీన్ కుమార్ ప్రజావాణి లో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం పెద్దపూర్ గ్రామములో ఎలాంటి గ్రామ పంచాయితీ తీర్మాణము లేకుండా, ముందస్తుగా ఎటువంటి సమాచారం ఇవ్వకుండా,గ్రామ పంచాయితీ రికార్డులలో నక్షా (మ్యాప్) లేకుండా నా స్వంత భూమిలో సీ.సీ రోడ్డు నిర్మించారు.మాజీ సర్పంచ్ గొట్టిముక్కుల రవీందర్ రెడ్డి, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు మరికొందరు కలిసి మా స్వంత గుడిసె స్థలంలో నుండి10 ఫీట్ల సీ.సీ రోడ్డును నిర్మాణం చేశారు. ఇట్టి రోడ్డు నిర్మాణం కేవలం ఒకే ఇల్లు కొరకు కాంపెల్లి శంకర్ ప్రయోజనం కొరకు మాత్రమే నిర్మించారు.ఈ సీ.సీ రోడ్డుకు ఇరువైపుల ఎలాంటి ఇండ్లు గానీ,రాకపోకలు గానీ లేవు.అయినప్పటికి నా స్వంత భూమిలో నుండి సీ.సీ రోడ్డు నిర్మాణం చేసి నా భూమి దాదాపు ముప్పావు గుంట వరకు కాంపెల్లి శంకర్ ప్రయోజనం కొరకు మాత్రమే నా భూమిలో సీ.సీ రోడ్డు ఉద్దేశ్యపూర్వకముగా నిర్మించారు. అలాగే వర్క్ లొకేషన్ పర్మిషన్ ఒక దగ్గర ఉండగా,వేరొక చోట ప్రారంభించి నిర్మాణాలు చేశారు. బాధితుని తల్లిదండ్రులును కోల్పోయి చదువుకున్న నిరుద్యోగినైన నా భూమి నాకు తిరిగి ఇప్పించి నా భూమిలో నుండి సీ.సీ రోడ్డు నిర్మించిన గొట్టి ము



క్కుల రవీందర్ రెడ్డి,పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులపై వీరికి సహకరించిన కాంపెల్లి శంకర్ తదితరుల పై విచారణ జరిపించి చట్టపరంగా,శాఖపరంగా తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు కలెక్టర్కు మొరపెట్టుకున్నారు.

## ఆత్మరక్షణకు కరాటే సాధన అవసరం






**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23 (నినాదం):** ఆత్మ రక్షణకు కరాటే సాధన అవసరమని ఇండి యన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కు మార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియలు అన్నారు. స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల ఆవరణలో ఒకినవ మార్షల్ ఆర్ట్స్ డమీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు కరాటే బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ నిర్వహిం చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూ టీ గ్రాండ్ మాస్టర్ కె వసంత్ కుమార్ చీఫ్ ఎగ్జామి నర్, బ్లాక్ బెల్ట్ హాజరయ్యారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకా రులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశా రు. ఈ సందర్భంగా చైర్మన్ సంజీవ్ కుమార్, ప్రిన్సి పల్ కృష్ణప్రియ మాట్లాడుతూ క్రీడాకారులను అ భినందిస్తూ కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల ఏకాగ్రత, పట్టుదల, మెమొరీ పవర్, సాహసం పెరుగుతుందని, ఆత్మరక్షణకు తోడ్పడు తుందని అన్నారు. గ్రాండ్ మాస్టర్ కే వసంత్ కుమార్ మా ట్లాడుతూ చదువుతో పాటు కరాటే, మార్షల్ ఆర్ట్స్ క్రీడలను ప్రోత్సహిస్తున్న ఇండియన్ పబ్లిక్ పాఠశా ల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తు న్నామని అన్నారు. చిన్న వయసులోనే కరాటే, మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల మెంటల్ గా స్టా మినా కూడా పెరుగుతుందని, రోగాలను దూరం చేస్తుందని, తల్లిదండ్రులు చిన్నారులను ప్రోత్స హించాలని అన్నారు. అనంతరం కరాటే బెల్ట్ గ్రే డింగ్ టెస్ట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు బెల్ట్ లను సర్టిఫికెట్స్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కరాటే కోచ్ కనకేష్, పీఈటీలు స త్యం, శివ,సతీష్, మమత ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

**గతంలో కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకమే కల్యాణ లక్ష్మి**

**పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ.చింతకుంట విజయ రమణారావు**





**సుల్తానాబాద్, ఫిబ్రవరి 23(నినాదం):** పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మి పథకం వరం లాంటిదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. సోమవారం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం,శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ఎలిగేడు మండలంలోని పాటు వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారు లకు 28 లక్షల 03,248 వేల రూపాయల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, 2013 – 14 సంవత్సరంలో తాను శాసనసభ్యుడిగా ఉన్న సమయంలోనే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపె ట్టారని అన్నారు. గతంలో ప్రవేశపెట్టిన ఈ పథకా న్ని బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కొనసాగించింది తప్ప పథకం వారిది కాదని అన్నారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తుందని దానికి నిదర్శనమే గ్రామాలలో జరిగిన ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆద రించి సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం అందిం చారని అన్నారు ఎలిగేడు మండలంలో 12 స ర్పంచ్ లు ఉంటే 11 కాంగ్రెస్ సర్పంచ్లు గెలిచారని పెద్దపల్లి, సుల్తానాబాద్ మున్సిపల్ లో 13 కాంగ్రెస్ రెబల్ తో కలిపి పెద్దపల్లిలో 31 మంది అభ్య ర్థులు రెబల్ తో సహా గెలుపొందారని అన్నారు. సంక్షేమ పథకాలలో ముందున్నామని ఫ్రీ బస్సు, రైతులకు సన్న వడ్లకు బోనసు, నిరుపేదలకు వై ద్యం కు ఎల్ఓసీలు, ఇందిరా ఇండ్లు, రేషన్ కార్డులు, ఇలా అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్ర మాలను చేపట్టి ముందుకు పోతున్నామని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేవిధంగా పాలన కొనసాగుతుందని రైతులకు పెద్దపీట వేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు మండల పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 6, 19, వార్డుల్లో పారిశుద్ధపై పర్యవేక్షణ







**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) ఫిబ్రవరి23 (నినాదం):** భైంసా పట్ట ణంలో సోమవారం 6, 19 ఇలా పలు వార్డులలో మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి గారు సంబంధిత వార్డ్ కౌన్సిలర్స్ తో కలిసి పారిశుద్ధ పనులపై పర్యవేక్షణ గావించారు.పలు సమస్యలను ప్రజలు తమ దృష్టికి తెగా,15 రోజుల కాల వ్యవదిలోనే ప్రతి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ప్రజలకు భరోసా కల్పించారు. చెత్తాచెదారంతో వున్నా ప్రదే శాన్ని పూర్తిస్థాయిలో పరిశుభ్రంగా చేస్తానని హామీ ఇచ్చారు. అయితే గత ఏడాది కాలంగా పెండింగ్ లో వున్నా పనులకు నూతనంగా ఎన్నికైన చైర్మెన్, పాలకవర్గం అవిశ్రాంతత లేకుం డా వాడ వాడలా ప్రజల సమస్యలను తెలుసుకొని,వాటిని తీర్చ డానికి శ్రమిస్తున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కరిస్తామని తెలిపారు. ఇటీవలి కాలంలో అనారోగ్యంతో మున్సిపల్ సిబ్బంది అయినటువంటి దుశ్యాంత్ ఆరోగ్య కారణాల తో మరణించడం జరిగింది ఈ విషయాన్ని గుర్తిం చిన చైర్మన్ దత్తాత్రి దుష్యంత్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని భగవంతుని వేడుకున్నారు.

## పసిపాప మృతికి కారకులైన
## దుర్మార్గులను శిక్షించాలి

**ఇప్పటికైనా సీ.ఎం నోరు విప్పి.. బహుజనులకు న్యాయం చేయాలి**


**మీడియా సమావేశంలో బీసీజేఏసీ, నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్**




**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 23(నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కమ్మెర గ్రామంలో మల్లన్న దర్శనం కోసం వెళ్లిన రజక కులానికి చెందిన చంద్రకళ కుటుంబంపై దాడిచేసి,రెండు నెలల పసి పాప మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని,బీ.సీ.జే.ఏ.సీ, నేషనల్ కోఆర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,కుమ్మెర కొండ పై ఉన్న ఆలయాన్ని కొందరు పెత్తందారులు తమ గుప్పిట్లో ఉంచుకొని అక్రమ వసూళ్లకు పాల్పడుతూ,ఆలయం దేవాదాయ శాఖ పరిధిలోకి రాకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. చిన్నారి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా,దాడి చేసిన పెత్తందారులు ఇచ్చిన ఫిర్యాదును ముందుగా పరిగణనలోకి తీసుకోవడం వారి కుల వివక్షపూరిత వైఖరిని స్పష్టం చేస్తోందన్నారు.సీ.ఎం సొంత జిల్లాలో బహుజనులపై దాడులు జరిగిన, ఇప్పటికీ రేవంత్ రెడ్డి స్పందించకపోవడం కుల దురాహంకారమని మండిపడ్డారు. ఇందుకు కారకులైన దుర్మార్గులను కఠినంగా శిక్షించి,బాధిత కుటుంబాన్ని అన్ని విధాల ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రజక సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి రామ్మూర్తి, ఏ.ఐ.ఎస్.ఎఫ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలసాని లెనిన్,టీ.ఆర్.పీ పార్టీ రాష్ట్ర నాయకులు గుండవేన స్వామి యాదవ్,బీ.సీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్ రావు,ఎస్సీ, ఎస్టీ,బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కట్కూరి సందీప్,కే.వీ.పీ.ఎస్, నాయకులు శ్రావణ్,కళ్లపల్లి అశోక్, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో నేటి నుండి గరికపాటి ప్రవచనాలు

**అయ్యప్ప ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తి**



**మంథని, ఫిబ్రవరి23(నినాదం):** మహా సహస్రావధాని పద్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాలు బుధవారం నుండి మూడు రోజులపాటు మంథనిలో ధర్మ ప్రచార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో నిర్వహించనున్న గరికపాటి ప్రవచనాలకు ధర్మ ప్రచార సంస్థ నిర్వాహకులు అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, అవధాని మోహన్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటులో పూర్తి చేశారు. మంగళవారం అయ్యప్ప స్వామి దేవాలయం వారంలో గరికపాటి ప్రవచనాలు నిర్వహించే సభా ప్రాంగణం వద్ద సుందరంగా ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ గరికపాటి నరసింహారావు చే నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించే ప్రవచనాల కోసం వస్తున్న గరికపాటికి స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి అయ్యప్ప దేవాలయం వరకు మహిళల కోలాటాల తో వేద పాఠశాల విద్యార్థులతో ఆయనకు స్వాగతం పలకటానికి ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రవచనాలు ఆలకించటానికి పట్టణ ప్రాంతంలో నుండే గాక ఇతర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అయ్యప్ప స్వామి దేవాలయం ఆవరణలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఇది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఆయన వెంట వైస్ చైర్మెన్ ముస్కుల సహేందర్ రెడ్డి ఉన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్ అంతటి పుష్పలతకు ఆత్మీయ సన్మానం

**వీణ అలీ మహమ్మద్**



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం):** సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 10 పదవ వార్డు నుండి గెలుపొంది, సుల్తానాబాద్ మున్సి పల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్ప లత ను ఎండి అలీ మహమ్మద్ శాలువాతో ఘన సన్మానం చేశారు.ఆయన తోపాటు అంతటి లక్ష్మణ్ గౌడ్, బాబార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ డ్రైవింగ్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు

**జిల్లా ఎస్పీ నితిక పంత్ ఐపీఎస్**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 23(నినాదం) :** త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ చేయటం నిషేధమని, మైనర్ వాహనం నడిపి పట్టుబడిన సందర్భాల్లో వాహన యజమానిపై కూడా కేసు నమోదు చేయబడుతుందని జిల్లా ఎస్పీ నితిక పంత్ ఒక ప్రకటనలో హెచ్చరించారు. వాహన యజమానులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ వాహనం నడిపినప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. ఈ ప్రమాదాలు వాహన యజమానితో పాటు ఇతర వ్యక్తులకు కూడా నష్టం కలిగించే అవకాశముందని, కాబట్టి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఎస్పీ సూచించారు. అలాగే, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, నంబర్ ప్లేట్ లేకుండా వాహనం నడపడం, నంబర్ ప్లేట్ దాచడం లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేయడం, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా శబ్ద కాలుష్యాన్ని సృష్టించే విధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. కొందరు వాహనదారులు నంబర్ గుర్తించలేని ఫ్యాన్సీ డిజైన్ లేదా తప్పుడు నంబర్లు ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా అన్ని వాహనాల నంబర్ ప్లేట్లను నిబంధనలకు అనుగుణంగా సరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా రాంగ్ సైడ్ పార్కింగ్, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, బాధ్యతారాహిత్యంగా ఓవర్ లోడెడ్ వాహనాలు నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తెలిపారు. వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు మరియు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నాలుగు చక్రాల వాహన దారులు సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రజా భద్రత కొరకు జిల్లా వ్యాప్తంగా నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు.

## పసిపాప మృతి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



**కొవ్వొతుల ర్యాలీతో ఘనంగా నివాళి**

**మంథని,ఫిబ్రవరి 23 (నినాదం) :** నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో రజకులు, మహిళల పై దాడి చేసి 2 నెలల పసిపాప ను చంపిన వారిని కఠినంగా శిక్షించాలని, బాధితుల కుటుంబానికి న్యాయం చేయాలని మంథని లోని వివిధ రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు బీసీ సంఘాలు రజక సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ ఘటన ను ఖండిస్తూ పట్టణంలోని నిరసన ర్యాలీ సోమవారం రాత్రి నిర్వహించి అంబేద్కర్ చౌక్ లో చిన్నారి మృతి కొవ్వొతులతో నివాళులర్పించారు. ఈనెల 19వ తేదీన నాగర్ కర్నూలు జిల్లా కొమ్మెర గ్రామంలో జరిగిన మల్లన్న జాతరలో రజకులు దేవాలయాలంలో దర్శనానికి వెళుతుంటే అపడంతో, గణేష్ అనే రజకుడు మేము ఎందుకు వెళ్ళదని అని అడిగినందుకు అక్కడే ఉన్న నలుగురు రజక మహిళలపై సర్పంచ్ ఆదేశానుసారంతో శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి వారు విచక్షణారహితంగా దాడి చేసి రెండు నెలల పసిపాపన కాళ్లతో తన్ని చంపారని ఆరోపించారు. రజక మహిళల పై దాడి చేయడం తోపాటు పసిపాప చంపిన వారిపై పోలీసులు కేసు నమోదు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సై ని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేస్తూ చర్యలు తీసుకోకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, సిపిఎం, బీజేపీ, బీసీ సంఘాల, ప్రజా, రజక సంఘాల నేతలు తగరం శంకర్ లాల్, ఏగోళపు శంకర్ గౌడ్, బూడిద గణేష్, పెండ్యాల రాం కుమార్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, ఆర్ల సందీప్, వేల్పుల గట్టయ్య, ఆరెపల్లి కుమార్, సబ్బని సంతోష్, గొబ్బూరి వంశీ, వీరబోయి రాజేందర్, చిలువేరి సతీష్, కొండేల మారుతి, మంథని లక్ష్మణ్, మోదుకు పురం విజయ్ కుమార్, సిరికొండ నాగన్న, మంథని రజక సంఘం నేతలు పోతరాజు సమయ్య, కొల్లూరి రాజయ్య, సమ్మయ్య, బాపు, సాయి, పైడాకుల నాగరాజు, పోతరాజు శ్రీనివాస్, కొండపర్తి బాపు లో పాల్గొన్నారు.

# కలిసి ముందుకు సాగుదాం



## కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపిద్దాం.. మీ అందరికీ తండ్రి పాత్ర పోషిస్తా

### కుటుంబంలా పాలన సాగిద్దాం: ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

### 8 మంది బీఆర్ఎస్ కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం... పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు.. ఘన సత్కారం

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ఫిబ్రవరి23(నినాదం)**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం గులాబీ శ్రేణుల సందడితో కళకళలాడింది. బీఆరఎస్ పార్టీకి చెందిన నూతన కార్పొరేటర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా, ఉత్సాహభరితంగా జరిగింది. ఎక్స్ అఫీషియో సభ్యులు, కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కూనంనేని సాంబ శివరావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి రాజకీయ గంభీరతను చేకూర్చారు. మేయర్ మూడ్ గణేష్ కార్పొరేటర్ల చేత ప్రమాణ స్వీకారం చేయించగా, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కె.సుజాత పరిపాలనా పరంగా ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు మాట్లాడుతూ.. "కలిసికట్టుగా ముందుకు సాగుదాం... కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపిద్దాం. రాజకీయ విభేదాలు పక్కనపెట్టి ప్రజల సేవే ధ్యేయంగా పని చేయాలి" అని పిలుపునిచ్చారు. ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం గెలుపు కాదని, అది బాధ్యతతో కూడిన ఆజ్ఞ అని పేర్కొన్నారు. "మీ అందరికీ తండ్రి పాత్ర పోషిస్తా... అంతా ఒక కుటుంబంలా పాలన సాగిద్దాం" అన్నారు. నగర అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుధ్య మెరుగుదల, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారం, యువతకు అవకాశాల కల్పన వంటి అంశాల్లో సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఎన్నికలప్పుడు రాజకీయాలని, ఇప్పుడు బిఆరఎస్, సిపిఐ, కాంగ్రెస్ అంతా కలిసి పనిచేయాలని, కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాలను జంట నగరాలు మాదిరి అభివ ద్ధి పథంలో నడిపించాలని తెలిపారు. నిధుల వినియోగంలో అందరి సహకారంతో మరింత సుందర కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుదామని తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో 7వ డివిజన్ సింధు తపస్వి, 32వ డివిజన్ గుగులోత్ రాంబాబు, 39వ డివిజన్ గుణచరిత్, 38వ డివిజన్ బత్తుల మధుచంద్, 60వ డివిజన్ బీమా శ్రీవల్లి, 29వ డివిజన్ మల్హోత్రా సాగర్, 10వ డివిజన్ వేల్పుల వీరమ్మ, 37వ డివిజన్ మల్లెల స్వప్న కుమారి ఉన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బాధ్యతలు స్వీకరించిన వీరు, గులాబీ పార్టీ ఆశయాలకు కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. బీఆరఎస్ కౌన్సిలర్లు మాట్లాడుతూ.. "ప్రజలు మాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మా మొదటి కర్తవ్యం. ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించడమే మా లక్ష్యం. ఎమ్మెల్యే గారి మార్గదర్శకత్వంలో సమిష్టిగా పనిచేసి కొత్తగూడెంను ఆదర్శ కార్పొరేషన్‌గా తీర్చిదిద్దుతాం" అని తెలిపారు. సమస్యలపై వెంటనే స్పందించే పాలన అందిస్తామని, ప్రతి ఇంటి అభివృద్ధే తమ రాజకీయ ధ్యేయమని స్పష్టం చేశారు. బిఆరఎస్ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, ఎంపి వద్దిరాజు రవిచంద్ర, జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నిర్ణయాల మేరకు నడుచుకుంటూ కార్పొరేషన్ అభివ ద్ధిలో భాగస్వాములం అవుతామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి , మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్ యాదవ్, సర్పంచులు బాదావత్ శ్రీకాంత్, మాలోత్ బలరాం నాయక్ పాల్గొని నూతన కార్పొరేటర్లకు అభినందనలు తెలిపారు. అలాగే బీఆరఎస్ పార్టీ నాయకులు కొట్టి వెంకటేశ్వరరావు, బీమా శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, బొమ్మిడి శ్రీకాంత్, మద్దెల సుధీర్ తదితరులు హాజరై గులాబీ శ్రేణుల ఐక్యతను చాటిచెప్పారు. ప్రమాణ స్వీకార కార్యక్రమం కేవలం ఒక అధికారిక ప్రక్రియగా కాకుండా, కొత్తగూడెం కార్పొరేషన్‌ను అభివృద్ధి దిశగా నడిపించే సంకల్ప సభగా మారింది. గులాబీ జెండా కింద సమిష్టిగా పనిచేస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే లక్ష్యమని, నగరాన్ని అభివృద్ధి శిఖరాలకు చేర్చేందుకు అందరూ ఒకే దిశగా అడుగులు వేస్తామని నేతలు, కౌన్సిలర్లు ఏకకంఠంగా ప్రకటించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం)**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, అర్జీలను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యాదయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి హాజరై ప్రజల నుంచి అర్జీలు, వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలకు పరిష్కారం చూపే బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో 40 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, అర్జీలను పరిశీలించి, సత్వర పరిష్కారం చూపేలా సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.



పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించేలా తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి నుంచి వచ్చిన, పెండింగ్ లో ఉన్న అర్జీలను సైతం వారంలో పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షల కోసం

# 22 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

### పకడ్బందీగా ఇంటర్ పరీక్షలను నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ.. అధికారులతో సమీక్షించిన కలెక్టర్

**పెద్దపల్లి రూరల్,ఫిబ్రవరి 23(నినాదం):**

జిల్లాలో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇంటర్ పరీక్షల నిర్వహణ పై అదనపు కలెక్టర్ లు జె.అరుణ శ్రీ, డి.వేణు లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో జనరల్,వొకేషనల్ కలిపి మొత్తం 10367 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అవుతున్నారని, వీరి కోసం 22 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్ష కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేయాలని,పరీక్ష కేంద్రాలలో కొంతమంది ముందస్తుగానే సెల్ ఫోన్లు,స్టడీ మెటీరియల్ పెట్టుకునే అవకాశం ఉంటుందని,పరీక్షల కంటే ముందే పూర్తి స్థాయిలో పరీక్ష కేంద్రాన్ని ఒకసారి చెక్ చేసుకోవాలని కలెక్టర్ చూపించారు. పరీక్ష కేంద్రాలకు ప్రవేశద్వారం వద్ద ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసే వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల వరకు ఎటువంటి పార్కింగ్ పెట్టవద్దని కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని,పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షల నేపథ్యంలో



విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు పరీక్షా కేంద్రాల రూట్ లలో స్పెషల్ బస్సులు నడపాలని అన్నారు. పరీక్ష కేంద్రంలో సి.సి కెమెరాలు ఏర్పాటు చేయాలని,పరీక్షా ప్రశ్న పత్రాల లీకేజీ ఎట్టి పరిస్థితుల్లోనూ జరగకుండా చీఫ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో సీ.సీ కెమెరాల సమక్షంలో ప్రశ్న పత్రాల కవర్ సీళ్లు ఓపెన్ చేయాలని,ఆ సమయంలో అధికారులు సెల్ ఫోన్ తీసుకు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ స్థానిక సంస్థలు పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి కల్పన, పెద్దపల్లి ఆర్.డి.వొ గంగయ్య, సురేష్, పెద్దపల్లి ఏ.సీ.పీ.జి.కృష్ణ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి.ప్రకాష్, మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ ,రమేష్ సంబంధిత అధికారులు,చీఫ్ సూపరెండెంట్ లు,తదితరులు పాల్గొన్నారు.

# పాలనలో బాధ్యత లేకపోతే చర్యలు తప్పవు

### భూ భారతి, సాదా బైనామా దరఖాస్తులు త్వరితగతిన పరిష్కరించాలి

### పీఎం శ్రీ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలి....అధికారుల సమీక్షలో కలెక్టర్ సీరియస్ హెచ్చరిక

**ఖమ్మం ప్రతినిధి, ఫిబ్రవరి 23 (నినాదం )**

పాలనలో నిర్లక్ష్యం లేదా బాధ్యతా రాహిత్యం సహించబోమని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహిం చిన సమీక్షలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో పరిపాలన అంశాలపై ఆయన విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి మరియు సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం లేకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి దరఖాస్తుపై రెగ్యులర్ మానిటరింగ్ ఉండాలని, పెండింగ్ వ్యవహారా లపై స్పష్టమైన నివేదికలు అందించాలని సూచించారు. పీఎం శ్రీ పాఠశాలలకు సంబంధిం చిన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని, పూర్తయిన పనుల







బిల్లులు వెంటనే సిద్ధం చేసి క్లెయిమ్ చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.అలాగే భూ సేకరణకు సంబంధించిన పెండింగ్ కోర్టు కేసుల్లో సకాలంలో కౌంటర్లు దాఖలు చేయాలని, మున్సిపాలిటీల్లో డంపింగ్ యార్డుల స్థలాల ఖరారులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఫిబ్రవరి 27న జరగనున్న దిశ సమావేశానికి ప్రతి అధికారి పూర్తి సమాచారంతో హాజరు కావాలని, శాఖల పని తీరుపై స్పష్టమైన వివరాలు సమర్పిం చాలని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# త్రివిక్రమ్-వెంకీ కాంబోలో ఎకె 47



టాలీవుడ్‌లో రాబోతున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఆదర్శ కుటుంబం ఎకె 47' విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న ఈ చిత్రం నుంచి ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు 40 శాతం షుటింగ్ పూర్తవగా వెంకీ టీం దుబాయ్ వెళ్లనుందట. 10 రోజుల పాటు దుబాయిలో సాగనున్న షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను ప్లాన్ చేసిందట త్రివిక్రమ్ టీం. దుబారులో వచ్చే సీన్లు సినిమాను ఎలివేట్ చేసేలా రిచ్‌గా ఉండబోతున్నాయని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ మూవీలో పాపులర్ తమిళ కమెడియన్ యోగిబాబు కూడా నటిస్తున్నట్టు తెలుస్తోండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే సినిమా షూటింగ్ జూన్ కల్లా పూర్తి కానుందని సమాచారం.ఇప్పటికే 'నువ్వు నాకు నచ్చావ్', 'మల్లీశ్వరి' వంటి హిట్ చిత్రాలకు రైటర్ హీరో కాంబోగా కలిసి పనిచేసిన త్రివిక్రమ్–వెంకీ ఇపుడు డైరెక్టర్ హీరోగా మొదటిసారి చేతులు కలపడంతో సినిమాపై క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఇటీవల విడుదలైన టైటిల్ అనౌన్స్‌మెంట్, ఫస్ట్ లుక పోస్టర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచేస్తున్నాయి.ఈ సినిమాలో కేజీఎఫ్ ఫేం శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తుండగా, నారా రోహిత్ కీలక పాత్రలో కనిపించనున్నాడు. ఈ మూవీని హారికా అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఎస్. రాధాకృష్ణ నిర్మిస్తున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తోపాటు క్రైం ఎలిమెంట్స్‌తో ఈ సినిమా ఉండబోతుందని తెలుస్తోంది.





## ఆరా ఆఫ్ ఉస్తాద్

# రెండో పాట విడుదల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ గురించి దర్శకుడు హరీష్ శంకర్ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం మార్చి 26న విడుదల కానుంది. ఈ చిత్రంలో శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాకు దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే షుటింగ్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా జరుపుకుంటుంది. ఇందులో భాగంగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' అనే రెండో పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా హరీష్ శంకర్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు.పవన్ కళ్యాణ్ రెండు దశాబ్దాలుగా మెడపై చెయ్యి వేసుకునే మేనరిజాన్ని గుర్తు చేస్తూ, దానికి మాటల రూపం ఇవ్వాలనే ఆలోచనతోనే 'నేను మెడ ముట్టుకుంటే తొడ కొట్టినట్టే' అనే డైలాగ్ వచ్చిందన్నారు. ఈ హుక లైన్ చెప్పగానే డీఎస్పీ ఉత్సాహంగా స్పందించారని తెలిపారు. మాస్ హుక లైన్‌లో కూడా ఫిలాసఫీ చెప్పొచ్చని దేవిశ్రీ ప్రసాద్ తనకు కాంప్లిమెంట్ ఇచ్చారని చెప్పారు. ఈ పాటను రచయిత చంద్రబోస్ కేవలం రెండు రోజుల్లో ఎనిమిది గంటల్లో రాశారని వెల్లడించారు. ఇది కేవలం అభిమానంతో రాసిన పాట కాదు. పవన్ కళ్యాణ్ లైఫ్ స్టైల్, ఆయన జర్నీపై అవగాహనతో వచ్చిన పాట. ఆయన వ్యక్తిత్వం, కష్టపడే స్వభావం ఈ పాటలో ప్రతి లైన్‌లో కనిపిస్తుంది. సినిమాల్లో కానీ, రాజకీయాల్లో కానీ ఆయనకు విజయాలు రాత్రికి రాత్రే రాలేదు. ఆ ప్రయాణం మొత్తం ఈ పాటలో వినిపిస్తుంది' అని హరీష్ శంకర్ అన్నారు.


NINADAM CINEMA

## పెళ్లికోసం ఉదయ్‌పూర్‌కు

# విజయ్-రష్మిక



టాలీవుడ్ క్రేజీ జంట విజయ్ దేవరకొండ– రష్మిక మందన్నా పేర్లు గత కొద్ది రోజులుగా నెట్టింట హాట్ టాపికగామారుతున్నాయి. వీరిద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ నడుస్తుందని ప్రచారం జరుగుతున్న వేళ ఎట్టకేలకు వధూవరులుగా పెళ్లిపీటలు ఎక్కబోతున్నారు. ప్రేమ, పెళ్లిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ ఇచ్చిన తరువాత పెళ్లి వేడుకల సందడి మొదలైంది. ఈ నెల 26న వివాహం జరగనుండగా, వేడుక కోసం ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్ పూర్‌కు బయల్దేరింది. ఎయిర్‌పోర్ట్‌లో కనిపించిన వీరి వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విజయ్ వెంట ఆయన సోదరుడు ఆనంద్ దేవర కొండ ఉన్నారు. ఇప్పటికే ఉదయ పూర్ ప్యాలెస్‌లో ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. గత కొంతకాలంగా వీరి ప్రేమ, పెళ్లిపై వార్తలు జోరందుకున్నాయి. సోషల్ మీడియాలో ఒకే పోస్ట్‌తో పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. అభిమానులు ప్రేమగా పిలిచే 'విరోష్' పేరునే తమ వివాహానికి శీర్షికగా పెట్టామని పేర్కొన్నారు.




# అల్లువారింట పెళ్లి సందడి



అల్లు వారింట పెళ్లి పనులు ఫుల్ జోష్‌లో జరుగుతున్నాయి. ఒకవైపు పసుపు దంచే కార్యక్రమాలు.. మరోవైపు బ్యాచిలర్ పార్టీలతో కొన్ని రోజుల నుంచి శిరీష్–నయనికల ఫొటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఎమ్మెల్సీ నాగబాబును పెళ్లికి ఆహ్వానించారు. సతీ సమేతంగా పవన్ కల్యాణ్, నాగబాబుల ఇళ్లకు వెళ్లిన అల్లు అరవింద్.. వారికి నూతన వస్త్రాలు అందించి పెళ్లికి పిలిచారు. మార్చి 6న అల్లు శిరీష్ –నయనిక ఒకటి కానున్నారు. ఈ వేడుకకు ఇప్పటికే చిరంజీవికి ఆహ్వానం అందిన విషయం తెలిసిందే. ఇటీవలే పసుపు దంచే కార్యక్రమం జరిగింది. ఆ ఫొటోలను అల్లు అర్జున్ సతీమణి స్నేహ తన ఇన్‌స్టాలో పంచుకున్నారు. హైదరాబాద్‌లోనే వీరి పెళ్లి జరగనున్నట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యులు, అత్యంత సన్నిహితులు ఈ వేడుకకు హాజరవుతారని సమాచారం. ఇక ఇటీవలే దుబారులో ఫ్రెండ్స్ సర్కిల్‌కు బ్యాచ్‌లర్ పార్టీ ఇచ్చారు. అక్కడి నుంచి వచ్చాక ఫిబ్రవరి 20న అల్లు అర్జున్ హైదరాబాద్‌లో కుటుంబ సభ్యులకు, టాలీవుడ్ నటీనటులకు పార్టీ ఏర్పాటు చేశారు. ఈ వేడుకలో రామ్ చరణ్ దంపతులతో పాటు శ్రీలీల, మృణాల్, ఫరియా అబ్దుల్లా మరికొందరు సందడి చేశారు.

# ది ప్యారడైజ్ నుంచి ప్రోమో సాంగ్ విడుదల



నాని హీరోగా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం 'ది ప్యారడైజ్'. మోహన్‌బాబు కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆగస్టు 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో దీని మొదటి పాటను విడుదల చేసేందుకు సిద్ధమయ్యారు. తాజాగా 'ఆయా షేర్' అనే సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. పూర్తి పాట ఫిబ్రవరి 24న రానుంది. అనిరుధ్ అందించిన సంగీతం జోష్ పెంచేలా కనిపిస్తోంది. ఇదిలావుంటే నేచురల్ స్టార్ నాని వరుస క్రేజీ ప్రాజెక్టలతో ఫుల్ బిజీగా ఉన్నారు. 'ది ప్యారడైజ్'లో నాని పూర్తిగా కొత్త గెటప్‌లో, ఊర మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్లు సమాచారం. ఈ పాత్ర కోసం ఆయన తన లుకనుపూర్తిగా మార్చుకోవడం విశేషం. రగ్డ్ స్టైల్, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో నాని మరోసారి మాస్ ఆడియన్స్‌ను టార్గెట్ చేస్తున్నాడని టాక వినిపిస్తోంది. 'దసరా'లో చూపించిన రా ఎనర్జీకి మించి ఈసారి మరింత పవర్‌ఫుల్ ప్రెజెన్స్ ఉంటుందని చిత్ర వర్గాలు చెబుతున్నాయి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787